17 వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
అనంతపురం జిల్లా | శ్రీ సత్యసాయి జిల్లా
సోమవారం | 08 జనవరి 2024 | పేజీలు 12

## దొరికినంత దోచుకో..
# దోచుకుంది అమ్ముకో!

గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్

రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యంగా ఉండటంతో కొందరు నాయకులు ఎక్కడ ప్రభుత్వ స్థలాలు కనబడిన వాటిని దోచుకుంటూ ఇష్టం వచ్చినట్లు లక్షల్లో అమ్ముకుంటూ కాసులను కూడా పెడుతున్నారు. అంతే కాకుండా కొందరు ప్రభుత్వ స్థలాలను దోచుకొని దర్జాగా ఇళ్ల నిర్మాణం చేస్తున్నట్లు రెవెన్యూ అధికారులకు తెలిసిన ఏమీ తెలియనట్లు మౌనంగా ఉంటూ జపం చేస్తున్నారు. దాంతో ప్రభుత్వ స్థలాలు ఎక్కడ లేకుండా ఆక్రమణకు గురవుతున్నాయి. ఇది ఇలాగే కొనసాగితే రాబోయే కాలంలో ఎక్కడ ప్రభుత్వ స్థలాలనేవి కనిపించవు. ఇకనైనా ఉన్నత స్థాయి అధికారులు ఇలాంటి వాటిపై చర్యలు తీసుకుంటే ప్రభుత్వ స్థలాలను కాపాడవచ్చు.

### అప్పుడు దోచుకున్నారు
### ఇప్పుడు అమ్ముకుంటున్నారు

- కొన్ని పట్టాలకు పాత ఎమ్మార్వో సంతకాలను ఫోర్జరీ చేసి అమ్మినట్లు ఆరోపణ
- ఇదంతా ఒక కౌన్సిలర్ కుమారుడి నిర్వాకం
- రెవెన్యూ అధికారులకు ఇదంతా తెలిసిన మౌన జపం



బినామీల పేర్లతో పట్టాలు సృష్టించి ఇళ్ళ నిర్మాణం

ఖాళీగా ఉంటే ఎవరు కొనరని బేస్ మట్టం వరకు వేసి ఇష్టం వచ్చినట్లు అమ్మకం

04 పేజీలో



# ఎన్నికల నిర్వహణ పారదర్శకంగా జరగాలి

### జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు

పుట్టపర్తి మేజర్ న్యూస్: కేంద్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను కచ్చితంగా పాటించి జిల్లాలో ఎన్నికల నిర్వహణ పారదర్శకంగా జరిగే విధంగా పటిష్ట చర్యలు చేపట్టాలని ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు ఆదేశించారు. కేంద్ర ఎన్నికల సంఘం ఈనెల 9 ,10 తేదీల్లో విజయవాడలో అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో ఎన్నికల నిర్వహణకు సంబంధించి సమీక్ష సమావేశం నిర్వహిస్తున్న నేపథ్యంలో ఆదివారం మధ్యాహ్నం పుట్టపర్తి కలెక్టర్ కార్యాలయంలో జిల్లాలోని నియోజకవర్గ,సహాయ ఎన్నికల అధికారులతో పోలింగ్ స్టేషన్ల వారీగా ఉన్న వసతుల ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ముందస్తు ఏర్పాట్లపై

మిగతా 03

## అక్రమబాటలో...
# ప్రైవేటు వైద్యం

- నిబంధనలకు విరుద్ధంగా ధనార్జనే ధ్యేయం
- మామూళ్ల మత్తులో ఆరోగ్యశాఖ
- సామాన్య మధ్యతరగతి ప్రజలను నిలువు దోపిడీ
- చూసి చూడనట్లు గా నిఘా సంస్థల వ్యవహారం



ప్రైవేటు ఆసుపత్రులు అమాయక ప్రజల ఆరోగ్యాన్ని పణంగా పెట్టి దోచుకుంటున్నాయి. దీనికి తోడు వైద్య ఆరోగ్యశాఖ అధికారులు చేదోడుగా నిలుస్తుండడంతో. దోపిడీకి అడ్డు అదుపు లేకుండా పోయింది. రోగుల అమాయక తత్వమే పెట్టుబడిగా డాక్టర్లు తెగ సంపాదిస్తున్నారు. రోగి రావడమే ఆలస్యం అవసరం ఉన్నా లేకున్నా కనీసం రోగి చెయ్యి పట్టుకోకుండానే రోగం ఏమిటో అని తెలుసుకోకుండానే మలేరియా, టైఫాయిడ్, డెంగు, అని రాస్తున్నారు.

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్

సొంత దయాగ్నొస్టిక్, సొంత ఔషధ దుకాణాలు డాక్టర్లే పెట్టుకుని వాళ్లు దగ్గరే రక్త పరీక్షలు చేస్తూ మొండిగా వ్యవహరిస్తున్నారు. వైద్యులు దయాగ్నస్టిస్ సెంటర్ నుండి 50 శాతం వచ్చే కమిషన్లకు కక్కుర్తి పడి టెస్టుల పేరుతో అమాయక పేదల రోగులకు నిలువ దోపిడి చేస్తున్నారు. అసలే విజృంభిస్తున్న విష జ్వరాలు, సీజన్ వ్యాధులతో పల్లెలకు పల్లెలు మంచాన పడుతున్న దుస్థితి ఏర్పడుతూ ఉంది. రోగులకు టెంపరేచర్

## పెనుకొండ, ధర్మవరం అసెంబ్లీ కోరే అవకాశం?

అభ్యర్థులుగా సత్యకుమార్, జిఎంశేఖర్,

### పొత్తు వికసిస్తే
### హిందూపురం ఎంపి బరిలో
# బిజెపి?


• జిఎం శేఖర్
• సత్యకుమార్

పెనుకొండ, మేజర్ న్యూస్ :

**ఉమ్మడి అనంతపురం జిల్లాలో బిజెపి తరపున హిందూపురం పార్లమెంటు ధర్మవరం నియోజకవర్గం పెనుగొండ నియోజకవర్గం లను కేటాయించాలని కోరుతున్నారు.**

బిజెపి తెలుగుదేశం జనసేన పార్టీలు పొత్తులో భాగంగా అనంతపురం ఉమ్మడి జిల్లాలో హిందూపురం పార్లమెంటు పరిధిలో హిందూపురం పార్లమెంటు ధర్మవరం పెనుగొండ నియోజకవర్గం కేటాయించాలని బలంగా కోరుతున్నారు. ఇటీవల విజయవాడ కేంద్రంగా జరిగిన ఉమ్మడి సమావేశంలో ఆయా నియోజకవర్గాల కు తమ అభ్యర్థులను కేటాయిస్తే విజయం తధ్యమని వారు అధిష్టానం దృష్టికి తీసుకు వెళ్లినట్లు తెలుస్తోంది. హిందూపురం పార్లమెంటుకు సత్య కుమార్ పేరును పరిగణలోకి తీసుకోవాలని ఆయన గతంలో హిందూపురం కేంద్రంగా స్థానికుడిగా మంచి గుర్తింపును సాధించుకున్నారని, బీసీ సామాజిక వర్గానికి చెందిన నేత కావడంతో బీసీలలో అత్యంత ఆదరణ కలిగి ఉన్నారని ఇవి ప్రధానంగా కలిసి వచ్చే అంశంగా వారు వెల్లడించారు. దీంతో పాటుగా ఆయన చేస్తున్న పోరాటాలు బిజెపి జాతీయ కార్యదర్శిగా ప్రధాన పాత్రను పోషిస్తున్న నేపథ్యంలో అవన్నీ పార్టీకి కలిసివచ్చే అంశాలని వారు తెలియజేశారు. దీంతో ఆయనను అక్కడ అభ్యర్థిగా నిలబెడితే తప్పక విజయం సాధిస్తారని పార్టీ సూచించినట్లు తెలిసింది. పెనుగొండ నియోజకవర్గం

మిగతా 2లో

## నేడు ఎంపీ చేతుల మీదుగా పెంచిన పింఛన్ పంపిణీ



కుందుర్పి, మేజర్ న్యూస్ : రాష్ట్రంలో వికలాంగ, వితంతు, వృద్ధులకు ప్రభుత్వం అందించే పింఛన్ నగదు రూ.2750ల నుండి రూ.3000లు పెంచిన సొమ్మును అందించేందుకు మండల కేంద్రంలో ఎంపీడీఓ కార్యాలయ సమీపంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అనంతపురం పార్లమెంట్ సభ్యులు తలారిరంగయ్య సోమవారం ముఖ్య అతిథిగా పాల్గొంటారని మండలంలోని ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొనాలని ఎంపీడీవో లక్ష్మీనరసింహ తెలిపారు.

## జనసేన పార్టీ పీఏసీ చైర్మన్ మనోహర్‌ను కలిసిన గుంతకల్లు నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ మణికంఠ



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : గుంతకల్లు నియోజకవర్గం జనసేన పార్టీ అధ్యక్షుడు ఆదివారం జనసేన పార్టీ పీఏసీ సభ్యుడు నాదెండ్ల మనోహర్ ని కలిసి సన్మానించారు. మణికంఠ మాట్లాడుతూ గుంతకల్లు నియోజకవర్గంలోని దీర్ఘకాలిక సమస్యల గురించి ప్రస్తుత రాజకీయ పరిస్థితుల పరిణామాలపై అలాగే జనసేన టిడిపి ఉమ్మడి కార్యాచరణ పై గౌరవనీయులు పిఏసి చైర్మన్ మనోహర్ తో చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన పార్టీ బలోపేతం కోసం చేపట్టవలసిన కార్యక్రమాలపై అలాగే నియోజకవర్గంలో ఉమ్మడి అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు అందరూ బలంగా పనిచేయాలని దిశ నిర్దేశాన్ని అందించడం, పార్టీ కోసం కష్టపడి పనిచేసే ప్రతి ఒక్కరిని పార్టీ గుర్తిస్తుందని వారి సేవలకు అనుగుణంగా పార్టీలో వారికి తగిన గుర్తింపు ప్రాధాన్యత ఉంటుందని నాయకుడు ఒక గొప్ప ఆశయం కోసం ముందుకు వెళుతున్న తరుణంలో నాయకులు కార్యకర్తలు అదినాయకుడి వెంట నిస్వార్ధంగా బలంగా నిలబడాలని బాధ్యతతో ప్రతి ఒక్కరూ పనిచేయాలని సూచించారు. నాదెండ్ల మనోహర్ సూచనలు, సలహాలతో రెట్టించిన ఉత్సాహంతో మరింత బలంగా పనిచేస్తాం మణికంఠకు తెలియజేశారు. మణికంఠ మాట్లాడుతూ గుంతకల్ నియోజకవర్గం లో కనివిని ఎరుగని రీతిలో ఉమ్మడి అజెండాతో కలిసి పని చేయడానికి సిద్ధంగా ఉన్నాము ఎందుకంటే రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి అధికారం చేపట్టిన తర్వాత రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారని ఉద్దేశంతోనే జనసేన పార్టీ వ్యవస్థాపకుడు పవన్ కళ్యాణ్ రాష్ట్ర ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకొని తెలుగుదేశం పార్టీ పెట్టుకున్న సంగతి తెలిసినదే. ఏ మాత్రం ఆలోచన చేయకుండా కలిసికట్ట పనిచేస్తామని తెలియజేశారు.

## గ్రామీణ పౌర సేవా సమితి ఆధ్వర్యంలో ఓటు హక్కుపై అవగాహన



గుంతకల్లు రూరల్, మేజర్ న్యూస్ : గుంతకల్లు మండల పరిధిలోని దోసులుడికి గ్రామంలో గ్రామీణ పౌర సేవా సమితి ఆధ్వర్యంలో ఓటు హక్కు పై అవగాహనా కార్యక్రమం నిర్వహించబడింది. పెద్దలు జిలకర శివరాం, సోషల్ టీచర్ బి సురేంద్ర ఓటు విలువ ప్రాధాన్యతను ప్రజలకు తెలియజేస్తూ ఓటును అమ్ముకోవడం, మద్యంకు లొంగి కాకుండా సమర్ధవంతులైన అభ్యర్థులకు ఓటు వేసి, ఓటును సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దోసులుడికి గ్రామంలో ఉన్న ఎస్ఆర్ఎస్‌టి సభ్యులు, మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బిజెపికి అగ్గిడి మల్లయ్య రాజీనామా



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : భారతీయ జనతా పార్టీ (బిజెపి) కి అగ్గిడి మల్లయ్య ఆదివారం రాజీనామా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం2022 లో కేంద్ర,రాష్ట్ర నాయకుల సమక్షంలో తాను బిజెపిలో చేరానని తెలిపారు. ఐతే జిల్లాలోని కొంతమంది అగ్రకుల నాయకులు పార్టీని వ్యాపార సంస్థ గా చూస్తున్నారు, దళిత నాయకులను తమ పాలేరులుగా చూస్తున్నారని,ఇలాంటి నాయకులు ఉన్నంత వరకు పార్టీ బలపడదని బావించి గత కొంతకాలంగా పార్టీకి దూరంగా ఉంటూ వచ్చానని, ఇక ఆ పార్టీలో కొనసాగలేక రాజీనామా చేశానని, భవిష్యత్ కార్యాచరణ త్వరలోనే ప్రకటిస్తానని మల్లయ్య తెలిపారు.

# పది ఫలితాల్లో కేజీబీవీ విద్యార్థులు వంద శాతంఉత్తీర్ణత సాధించాలి

### శిక్షణ తరగతుల్లో డిఈవో, ఏపీసీ



బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్:

అనంతపురం జిల్లాలో 2023-24 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థినులందరూ వంద శాతం పాస్ కావాలనే లక్ష్యంతో కేజీబీవీ లో పనిచే స్తున్న ఇంగ్లీష్, మాథ్స్, ఫిజిక్స్, బయాలజీ టీచర్లు పనిచేయాలని డి ఈ ఓ వి. నాగరాజు, సమగ్ర శిక్ష ఏపిసి వరప్రసాద్ లు పిలుపునిచ్చారు. ఆదివారం బుక్కరాయసముద్రం కేజీబీవీలో టీచర్లకు శిక్షణ కార్యక్రమాన్ని డిఈవో, ఏపీసి మాట్లాడుతూ గతంలో 10వ తరగతి పరీక్షల్లో అనంతపురం జిల్లా చివరి స్థానంలో నిలిచిందని, అలాగే గత విద్యా సంవత్సరంలో రాష్ట్రంలో కేజీబీవీ విద్యాసంస్థలు పదవ తరగతి ఫలితాల్లో చివరి స్థానంలో నిలిచాయన్నారు. కేజీబీవీలో చదువుతున్న పిల్లలు పేద కుటుంబాల నుంచి వచ్చిన పిల్లలని ఈ విద్యా సంవత్సరంలో నూరు శాతం ఫలితాలు సాధించాలని కోరారు. అలాగే ఈరోజు ఓరియంటేషన్లో స్టేట్ రిసోర్స్ పర్సన్స్ ఇచ్చే సూచనలు సలహాలను పాటించి 10వ తరగతి ఫలితాల్లో నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని కోరారు. జిసిడిఓ మహేశ్వరి మాట్లాడు తూ 10వ తరగతి విద్యార్థుల కోసం రాష్ట్ర కార్యాలయం నుంచి వచ్చిన పంచతంత్ర ప్లాన్ అమలు చేయాలని కోరారు.కేజీబీవీ టీచర్ల ఓరియంటేషన్ కార్యక్రమాన్ని సి ఎస్ ఆర్ అకాడమీ సంస్థ స్పాన్సర్ చేశారు. సి.ఎస్.ఆర్ అకాడమీ కన్వీనర్ ప్రణయ్ సిద్దార్థ మాట్లాడు తూ చదువు వల్లనే అన్ని రంగాల్లో అభివృద్ధి సాధ్యమ వుతుందని, అనంతపురం జిల్లా వెనుకబడిన ప్రాంతం కాబట్టి చదువే అభివృద్ధికి మార్గం అన్నారు. పేద పిల్లల చదువు కోసం ఆర్ డిటిసంస్థ స్ఫూర్తితో సాధ్యమైనంత మేర విద్య అభివృద్ధి కార్యక్ర మాలు నిర్వహిస్తామన్నారు.ఈ ఓరియంటేషన్ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఏ ఎం ఓ చంద్రశేఖర్ రెడ్డి, సిఎం ఓ గోపాల్, ఏపీవో నారాయణస్వామి మరియు స్టేట్ రిసోర్స్ పర్సన్స్, టీచర్లు పాల్గొన్నారు.

### ఆంధ్రప్రదేశ్ ల్యాండ్ యాక్టును

# వెంటనే రద్దు చేయాలి

### - సిపిఐ స్టేట్ లీడర్ జగదీష్, మానవ హక్కుల జాతీయ కార్యదర్శి డాక్టర్ బి ఎస్ కృష్ణారెడ్డి



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్ ఆదివారం గుంతకల్లు సిపిఐ ఆఫీసులో ఆంధ్రప్రదేశ్ భూ యాజమాన్య హక్కుల చట్టం పై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి పట్టణ కార్యదర్శి ఎస్ గోపీనాథ్ అధ్యక్షులుగా, ఈ సమావేశంలో తెలుగుదేశం సిపిఎం, బి ఎస్పి, మరియు న్యాయవాదులతో పాటు రైతు సంఘాల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు. సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్ మరియు మానవ హక్కుల అధినేత బిఎస్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఇప్పటికే భూ యాజమాన్యం హక్కులను నిర్ధారించడానికి ఆర్డిఓ, జెసి, కోర్టులు పనిచేస్తున్నాయి. తాలూకా, జిల్లా స్థాయిలో సివిల్ కోర్టులు కూడా ఉన్నాయి. అలాంటప్పుడు మరలా ప్రత్యేక చట్టం ద్వారా ల్యాండ్ టైటిల్ నిర్ణయించడానికి రెవెన్యూ అధికారులను నియమించడం, అనేది కేవలం పేద ప్రజల వ్యవసాయ భూములను అధికారంలో ఉన్న పెద్దలు కబ్జా చేయడానికి ఉపయోగపడుతుందన్నారు. ఈ చట్టం రాజ్యాంగ విరుద్ధం కూడా. ప్రజాస్వామ్య వ్యవస్థలో న్యాయస్థానాలే కీలకంగా ఉన్నాయి. అలాంటి న్యాయస్థానాలను పక్కనపెట్టి ల్యాండ్ టైటిల్ కి ఒక రెవిన్యూ అధికారిని జిల్లా స్థాయిలో నియమిస్తే సామాన్య ప్రజలకు వారి ఆస్తులకు భద్రత లేకుండా పోతుందన్నారు. ఎందుకంటే రెవెన్యూ అధికారులు రాష్ట్ర ప్రభుత్వ ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రుల, చేతుల్లో కీలుబొమ్మలుగా వ్యవహరిస్తున్నారు. అలాంటప్పుడు న్యాయమే జరగదు. మరో అడ్వకేట్ సురేష్, వై శ్రీనివాసులు మాట్లాడుతూ ఈ చట్టము ఎంత ప్రమాదకరమైందో ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పారు. బీఎస్పీ జిల్లా నాయకుడు శ్రీనివాస్ మాట్లాడుతూ అధికార పార్టీ వారికి భూములు స్వాహా చేయడానికి ఈ చట్టం తెచ్చుకున్నారని తెలిపారు. తెలుగుదేశం పార్టీ నాయకులు మస్తాన్ యాదవ్, జగదీష్ బాబు మాట్లాడుతూ ఈ చట్టానికి వ్యతిరేకంగా మా పార్టీ ఆందోళన చేస్తుందని మా పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రద్దు చేస్తామని తెలిపారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు గోవింద్ మాట్లాడుతూ ఈ చట్టంపై రైతుల్లో కూడా అవగాహన కల్పించి రైతులతో కలిసి ఉద్యమం నిర్వహిస్తామని తెలిపారు. సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి వీరభద్ర స్వామి మాట్లాడుతూ ప్రశాంతంగా ఉండే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం రాష్ట్ర ప్రభుత్వం చేస్తుంది అధికార పార్టీ నాయకులు, మొదలగువారు లబ్ధి పొందడానికి ఈ చట్టం వర్తిస్తుందని తెలిపారు. సహాయ కార్యదర్శి మహేష్, పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ఎండి గౌస్, రైతు సంగం నాయకులు రామాంజనేయులు, సిపిఎం పార్టీ నాయకులు దాసరి శీన, ఏఐటీయూసీ మండల కార్యదర్శి ఈశ్వరయ్య, కత్తి సిన, ఎఐవైఎఫ్ నాయకులు నందు, నియోజకవర్గ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘము కార్యదర్శి రామాంజనేయులు, ఉమ్మార్ బాషా, రైతులు రమేష్, చిదంబరం, తదితరులు ప్రసంగించారు.

### ఎన్నారై విద్యాసంస్థలలో

# ముగ్గుల పోటీలు

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: అనంతపురం పట్టణంలోని ఆదిమూర్తినగర్ లోని ఎన్నారై విద్యాసంస్థల్లో ఆదివారం ఘనంగా ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా విద్యాసం స్థలో పాఠశాల, కళాశాల విద్యార్థినులు అందరూ చాలా అద్భుతంగా, సామాజిక స్పృహ ఉండేలా ముగ్గులు వేశారు.ఈ కార్యక్రమానికి జడ్జ్ గా అనంతపురం నగర డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య హాజరై మాట్లాడుతూ విద్యార్థులు వేసిన కరోనా,ఆడపిల్ల విద్యపై అవగాహన, మూఢనమ్మకాలపై అవగాహన లాంటి ముగ్గులు వేయడం ఆలోచిం పజేసింది అని, ఎన్నారై విద్యాసంస్థల వారు పిల్లలను ఈ విధమైన సామాజిక స్పృహ తో కూడిన విద్యను అందజేయడం అభినంద నీయమ అన్నారు. సిబ్బంది అందరూ సమిష్టిగా కృషి చేస్తూ ఒత్తిడి లేని విద్యను ఈ జనరేషన్ లో అందజేయడం శుభ పరిణామం అని పేర్కొన్నారు. ఛైర్మన్ వెన్నపూస విశ్వనాథ్ రెడ్డి మాట్లాడుతూ విద్యాసం స్థలు అనేవి విద్యార్థులను భవిష్యత్ తరాలకు ఉపయోగపడేలా ఉండాలనే సదుద్దేశంతో విద్యాసంస్థను ముందుకు తీసుకెళ్తున్నామని,అందులో భాగంగా ఈ ముగ్గుల పోటీల ద్వారా మన యొక్క సంస్కృతి,సంప్రదాయాలను గుర్తుచేస్తూ ముగ్గులు వేయడం అనేది ప్రాచీనకాలం నుండి వస్తున్న పురాతన సంప్రదాయాన్ని నేటి యువత విస్మరిస్తుండటంతో,వాటిని గుర్తు చేస్తూ జీవితం అనేది పాత,కొత్త సంప్రదాయాల కలయిక అని,వీటిని నేటి తరం విద్యార్థులు పాటించే విధంగా తోడ్పాటు చేయడం గురువులుగా మా విద్యాసంస్థల భాద్యత అని తెలియజేసారు.ఈ సందర్భంగా ముగ్గుల పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు డిప్యూటీ మేయర్ బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో ఎం.డి చంటి రెడ్డి,వైస్ ప్రిన్సిపాళ్లు శోభ, శ్రీలత, ప్రశాంత్, రవి, అనిల్, గౌతమ్ రెడ్డి, భాను, సిబ్బంది పాల్గొన్నారు.






### పొత్తు వికసిస్తే హిందూపురం

# ఎంపి బరిలో బిజెపి?

మొదటి పేజీ తరువాయి

పరిధిలో ఉమ్మడి అభ్యర్థిగా జిఎం శేఖర్ పేరును పరిశీలనలోకి తీసుకొచ్చారు. ఆయన వివాదారహితుడిగా పార్టీ సీనియర్ నేతగా అనుభవిజ్ఞుడిగా పెద్ద ఎత్తున పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని పార్టీ శ్రేణుల్లో ప్రత్యేకతను చాటుకున్నారు. ప్రజా సంక్షేమానికి పాటుపడుతూ అనేక కార్యక్రమాలను ఆయన నిర్వహిం చారు. పార్టీ సీనియర్ నేతగా కూడా ఆయన అనేక కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రత్యేక గుర్తింపును తెచ్చుకున్నారు. ఈ నేపథ్యంలో ఆయనకు పెనుగొండ నియోజకవర్గ సీటును కేటాయించడం ద్వారా తప్పక విజయం సాధిస్తారని అంటున్నారు.

## సూర్య సేవా సమితి ఆధ్వర్యంలో నూతన కమిటీ ఎన్నిక



రాయదుర్గం టౌన్ న్యూస్ : రాయదుర్గం పట్టణంలో సూర్య సేవా సమితి ఆధ్వర్యంలో నూతన కమిటీ ఎన్నిక జరిగినది నూతన అధ్యక్షుడిగా సి. మల్లికార్జున, సెక్రటరీ ఎస్ సురేష్, వైస్ ప్రెసిడెంట్ గౌని లక్ష్మీరెడ్డి ,జాయింట్ సెక్రటరీ కె మల్లారెడ్డి, ట్రెజరర్ జి.మహేష్‌లను ఎన్నుకోబడ్డారు. వీరు మాట్లాడుతూ గత 14 సంవత్సరములుగా సూర్య సేవా సమితి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు జరుగుతున్నాయని ఈ సంవత్సరం కూడా అదనంగా సేవా కార్యక్రమాలు జరుగుతాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాయి శేఖర్, మేకల శ్రీనివాసులు, మామిడి తిప్పేస్వామి, డాక్టర్ షబ్బీర్, మురళి , ఫణీంద్ర కుమార్, కె.వి శ్రీనివాసులు, హరి కృష్ణ వన్నూరు స్వామి, నిషార్ బి ఎన్ నరసింహ, ప్రభాకర్ ,అస్లాం గోల్డ్ ఇస్మాయిల్, ఉబేదుల్లా తదితరులు పాల్గొన్నారు.

## ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు ప్రాభించునున్న విశిష్ఠ అవార్డు గ్రహీత ఉపాధ్యాయుడు బద్దే నాయక్



శెట్టూరు, మేజర్ న్యూస్ : వచ్చే నెల ఫిబ్రవరి మాసం నుండి ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు ప్రారంభించనున్నట్లు విశిష్ఠ అవార్డు గ్రహీత ఉపాధ్యాయుడు బద్దే నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 2015నుండి దాదాపు 9సంవత్సరాల నుండి సేవా కార్యమాలు చేస్తున్నట్లు తెలియజేశారు. కళ్యాణదుర్గం నియోజకవర్గం లో సొంత ప్రాంతం మమకారంతో పుట్టిన ప్రాంతానికి ఏదైనా చేయాలన్న సంకల్పంతో సేవా కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. తాను నిరుపేద కుటుంబంలో జన్మించానని పేదరికంతో ఏ ఒక్కరూ ఇబ్బంది పడకూడదన్నారు. పేదరికంతో విద్య దూరం కాకూడదు అని పేదరికం తో విద్యకు దూరమయ్యే విద్యార్థులకు తన వంతుగా సాయం చేస్తున్నానన్నారు. అంతే కాకుండా వైద్య చికిత్స కోసం ఇబ్బంది పడే వారికి కూడా తన వంతుగా సహకారం అందిస్తానన్నారు. జనవరి లోపే ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ ప్రారంభించి మాఘమాసం సందర్బంగా ఫిబ్రవరి నెలలో మరిన్ని సామజిక సేవా కార్యక్రమాలు ప్రారంభిస్తామని తెలియజేశారు. అలాగే తాను చేసే సామజిక సేవా కార్యక్రమాలకు తన మిత్రులు, శ్రేయోభిలాషులు, బంధువుల ప్రోత్సాహం తోనే చేస్తున్నా అన్నారు వీరి ప్రోత్సాహం తో మరిన్ని కార్యక్రమాలు చేస్తా అన్నారు.

## పెంచిన పింఛన్‌ను పంపిణీ చేసిన సుదర్శన్ రెడ్డి



డి హీరేహాల్, మేజర్ న్యూస్ : మండల పరిధిలో సోమలాపురం గ్రామంలో ఏపీఐఐసీ చైర్మన్ మెట్టు గోవింద రెడ్డి వీరాభిమాని సోమలాపురం సుదర్శన్ రెడ్డి జగనన్న పెంచిన రూ.3000ల పెన్షన్ ను సర్పంచ్ సోమలాపురం సుదర్శన్ రెడ్డి అధ్యక్షతన వారి చేతుల మీదుగా అందించడమైనది. సోమలాపురం సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ జగనన్న ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమ పథకాలను ప్రజలకు నేరుగా అందే విధంగా కుల మతాలకు అతీతంగా పార్టీలకు అతీతంగా ప్రతి పథకం అందించే విధంగా కృషి చేయాలని మెట్టు గోవిందరెడ్డి ఆదేశించారు. మెట్టు గోవిందరెడ్డికి ఎమ్మెల్యే టికెట్ వచ్చిందని వారిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సోమలాపురం గ్రామస్తులకు తెలియజేశారు.

## సామాజిక బస్సు యాత్రకు మైనారిటీ నేతల అపూర్వ స్వాగతం

### భారీ గజమాలతో నాయకులకు ఘన సత్కారం

ఉరవకొండ, మేజర్ న్యూస్ : పట్టణంలో ఆదివారం జరిగిన సామాజిక సాధికార బస్సు యాత్రకు మైనారిటిలు అపూర్వ స్వాగతం పలికారు. సామాజిక సాధికార యాత్ర లో భాగంగా ఉరవకొండలో బస్సు యాత్ర నిర్వహించారు. పట్టణ వీధుల గుండా సామాజిక బస్సు యాత్ర టవర్ క్లాక్ వద్దకు చేరుకుంది. ఈ సందర్భంగా పట్టణానికి చెందిన ముస్లిం, మైనార్టీ సోదరులు భారీ గజమాలతో బస్సు యాత్రకు, పార్టీ నాయకులకు ఘన స్వాగతం పలికి తమ అభిమానాన్ని చాటుకున్నారు. గజమాల వేదయడానికి భారీ క్రేన్ సాయం తో ఈ గజమాల వినియోగించారు. ఈ స్వాగత కార్యక్రమంలో మైనారిటీ నాయకులు పిఏసీఎస్ చైర్మన్ వడ్ల షేక్షావలి, కో అప్షన్ సభ్యుడు పామిడి సలీమ్, వక్ఫ్ బోర్డు డైరెక్టర్ మీరం బాషా, యువజన విభాగం జిల్లా కార్యదర్శి వడ్ల సలీమ్, మద్దికెర అన్వర్,పామిడి నూర్, బెలగల్ షమ్ము, తాజు,హెూన్నూరు సాబ్, యూసుఫ్, ఏజియాజ్, షామిర్, ఇతర మైనారిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికల నిర్వహణ పారదర్శకంగా జరగాలి

మొదటి పేజీ తరువాయి

ఇప్పటివరకు జిల్లాలోని పార్లమెంట్ మరియు 6 శాసనసభ నియోజకవర్గ పరిధిలో ఎన్నికల నిర్వహణలో భాగంగా ఇప్పటివరకు జరిగిన ముందస్తు ఏర్పాట్లపై సమగ్ర సమాచారాన్ని సంబంధిత అధికారుల ద్వారా వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ అంశంపై కలెక్టర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పెనుగొండ సబ్ కలెక్టర్ అపూర్వ భరత్, ఎన్ఫోర్స్మెంట్ సూపరిటేండెంట్ రవికుమార్, డిఆర్ఓ కొండయ్య, పుట్టపర్తి ఆర్డిఓ భాగ్యరేఖ, ధర్మవరం ఆర్డీవో రమేష్ రెడ్డి, ఆర్డిఓ సన్ని వంశీ కృష్ణ, ఆయా ఎఈఆర్వోలతో వివిధ అంశాలపై చర్చిస్తూ సమీక్షించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలను అమలు చేయాలని ఆదేశించారు. జిల్లాలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఇదివరకే సూచించిన విధంగా ఎన్నికల నిర్వహణ సన్నద్ధత చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా నుండి తనతో పాటు జిల్లా ఎస్పీ కూడా కేంద్ర ఎన్నికల సంఘం నిర్వహించే సమీక్ష సమావేశానికి హాజరవుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. అందువల్ల ఓటరు జాబితా వివరాలు, పోలింగ్ కేంద్రాల ఏర్పాట్లు, ఎన్నికల నిర్వహణ అధికారులు ఇతర సిబ్బంది నియామకాలు,కొరత, స్వీప్ ప్రక్రియ, ఓటర్ జాబితాలో స్వీకరించిన ఫిర్యాదులు వాటి పరిష్కారాల వివరాలు, పెండింగ్ సమస్యలు, ఈవీఎం గోదాముల ఏర్పాటు, పోస్టల్ బ్యాలెట్ , కౌంటింగ్ కేంద్రాల గుర్తింపు, పోలింగ్ కేంద్రాలలో వసతుల కల్పన, ఎన్నికల ప్రక్రియలో ప్రావిణ్య శిక్షకుల కార్యకలాపాల వివరాలు, ఓటరు నమోదు మరియు తొలగింపులు, జాబితాలో మార్పులకు సంబంధించిన వివరాలు, ముఖ్యంగా ఓటరు జాబితాలోని వ్యత్యాసాలు, అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు, పోలీసు శాఖకు సంబంధించి 2014 మరియు 2019 లో తీసుకున్న చర్యలు, జిల్లాలో జరిగిన సంఘటన వివరాలను సమగ్రంగా నివేదిక రూపంలో అందజేయాలని ఆదేశించారు. జిల్లాలో గత ఎన్నికల నిర్వహణ సమయంలో పోలీసు శాఖ ద్వారా సీజ్ చేసిన లిక్కర్, డబ్బు, డ్రగ్స్ వివరాలు తదితర విషయాలపై కూడా నివేదికలను సమర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఎన్నికల విభాగం డిప్యూటీ తాహసిల్దారు మైనుద్దిన్ మరియు ఆయా మండలాలు చెందిన ఎన్నికల విభాగం డిప్యూటీ తహసీల్దార్లు పాల్గొన్నారు.

## కన్వర్ట్ క్రిస్టియన్స్ దళితులు కాదు

### ఇసుక మాఫియా కోసమే నకిలీ దళితుల ధర్నాలు

**: కొత్తపల్లి మల్లికార్జున**



**తాడిపత్రి మేజర్ న్యూస్** : కన్వర్ట్ క్రిస్టియన్లు దళితులు ఎలా అవుతారని తాడపత్రి పట్టణంలోని జెసి నివాసంలో ఆదివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో అధికారులను కొత్తపల్లి మల్లికార్జున ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెన్నా నదిలో ఇసుక అక్రమ రవాణా గత కొంతకాలం యదేచ్ఛగా జరుగుతుంది. అధికారుల నుంచి ఎటువంటి స్పందన రాకపోవడంతో ఇసుక అక్రమ రవాణాను మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి రెండవ తేదీ నుంచి అడ్డుకుంటామని గతంలో తెలిపారు. చెప్పిన విధంగానే గత శుక్రవారం ఇసుక అక్రమ రవాణాతో వెళ్తున్న వాహనాలను అడ్డుకోవడం జరిగిందని వాహనాలపై కానీ, వాహన యజమానులపై గాని ఇటువంటి కేసు నమోదు కాలేదన్నారు. కానీ అక్రమ ఇసుక రవాణాను అడ్డుకున్న మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డి పై మరికొందరిపై మాత్రం ఎటువంటి విచారణ లేకుండా ఎస్సీ ఎస్టీ కేస్ నమోదు చేశారని అన్నారు. అధికారిగా ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలంటే ముందుగా ఫిర్యాదు దారుడు ఎస్సీ నా కాదా అని విచారించాల్సిన బాధ్యత ఎంతైనా ఉందన్నారు. ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయడానికి ఫిర్యాదు దారుడు ఎస్సీ కాదని కన్వర్ట్ క్రిస్టియన్ అని ఆధారాలతో మీడియాకు చూపించారు. 1950 ప్రెసిడెంట్ ఆర్డర్ ప్రకారం హిందూ మతం కానీ దళితులందరూ బీసీలుగా తరలించబడతారని అని అన్నారు. ఎస్సీ ఎస్టీ కేస్ పెట్టిన ఫిర్యాదుదారుడు ఎస్సీ కాదని కన్వర్ట్ క్రిస్టియన్ అని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. ఆ వ్యక్తికి ఇచ్చిన కులం సర్టిఫికెట్ రద్దయ్యేలాగా ఫిర్యాదు చేస్తామని అన్నారు. ఇటువంటి ఆధారం లేకుండా ఎస్సీ ఎస్టీ కేస్ నమోదు చేసిన పోలీస్ అధికారులను కూడా కోర్టుకు పిలిపిస్తామని అన్నారు. నకిలీ దళితులు కేవలం ఇసుక మాఫియా నుంచి వచ్చే డబ్బుల కోసమే ధర్నాలు చేశారు కానీ దళితుల ప్రయోజనాల కోసం కాదని అన్నారు.



## ఐక్యతతోనే దివ్యాంగుల సమస్యలు పరిష్కరించుకుందాం

### కుందుర్పిలో సక్షం దివ్యాంగ కేంద్రం ఏర్పాటు

**కుందుర్పి, మేజర్ న్యూస్** : దివ్యాంగుల సమస్యలను ఐక్యతతోనే పరిష్కరిస్తున్నామని ప్రతినిధులు పిలుపునిచ్చారు. మండల కేంద్రమైన కుందుర్పిలో కుసుమగిరి వికలాంగుల సంఘం ఆధ్వర్యంలో వికలాంగుల సంఘం అధ్యక్షులు సజ్జలవెంకటేష్ అధ్యక్షతన సక్షం సంస్థ ఆధ్వర్యంలో వికలాంగులకు అవగాహన కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. దివ్యాంగుల కోసం పనిచేస్తున్న అఖిల భారత సేవసంస్థ అనంతపురం జిల్లా కమిటీ మరియు కుందుర్పి కుసుమగిరి మండల సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దివ్యాంగుల సమావేశంలో పలువురు నాయకులు మాట్లాడుతూ దివ్యాంగులు ప్రధానంగా ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి పరిష్కారాల కోసం తీసుకోవాల్సినటువంటి చర్యలు, దివ్యాంగులకు ప్రభుత్వ పథకాలపై అవగాహన ఆవాహన కల్పించారు. సక్ష్యం సంస్థ ప్రధానంగా విద్యా వైద్యం ఉపాధి అనే అంశాలపై దేశవ్యాప్తంగా పని చేస్తున్నదని ప్రాంతీయ కార్యదర్శి విజయవాడ శ్రీకృష్ణమోహన్ తెలిపారు. దివ్యాంగులు వారికి వారు సహకారం అందించుకోనే ఉద్దేశంతో మండల కేంద్రంలో దివ్యాంగులు సేవాకేంద్రం ప్రారంభించారు. దివ్యాంగులు సమస్యలకు పరిష్కారం కోసం 9490715548 నెంబర్ ను సంప్రదించి పరిష్కారాలను పొందవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా కార్యదర్శి మల్లికార్జున, సహకార్యదర్శి శీనానాయక్, భాగ్యలక్ష్మి,ఆదినారాయణ భాస్కర్, ఆనంద్, లక్ష్మి, హరి, మర్రిస్వామి, శ్రీనివాసులు వివిధ గ్రామాల నుండి వచ్చిన దివ్యాంగులు పాల్గొన్నారు.

## జూదరులు అరెస్ట్

**లేపాక్షి మేజర్ న్యూస్**: లేపాక్షి మండలంలోని కొండూరు శివారులో పేకాట ఆడుతున్న స్థావరాలపై ఎస్ఐ గోని ఆధ్వర్యంలో పోలీసులు ఆదివారం సాయంత్రం దాడులు నిర్వహించారు. వీరిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి రూ.5250లు స్వాధీనం చేసుకున్నామన్నారు. వీరందరిపై కేసు నమోదు చేసుకున్నట్టు ఎస్ఐ పేర్కొన్నారు.

## పంచాయతీలు వారీగా వైసీపీ కార్యకర్తల సమావేశాలు

**నల్లమాడ, మేజర్ న్యూస్** : వైఎస్ఆర్సిపి పార్టీ గెలిపే ధ్యేయంగా పనిచేయ డానికి నాయకులు, కార్య కర్తలు నడుము బిగించా లని, 2024 ఎన్నికలలో మళ్ళీ వైసీపీ జెండా ను ఎగరవేయడానికి ఇప్పటి నుంచే నియోజకవర్గంలో సుడిగాలి పర్యటన చేపట్టడానికి నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో సమా వేశాలు ఏర్పాట్లు చేస్తున్నట్లు సహకార సంఘం అధ్యక్షు లు జె సి ఎస్ కన్వీనర్ అంకిరెడ్డి గంగిరెడ్డి తెలిపారు. నేడు సోమవారం పంచా యతీల వారీగా 9 గంటలకు చారుపల్లి, ఎర్ర వంక పల్లి, 10 గంట లకి కొండ కింద తండా, వెళ్ళమద్ది ,11 గంటలకు రెడ్డిపల్లి ,12 గంటలకు వంకర కుంట , 1 గంటకు పాత బత్తలపల్లి, 2 గంటలకు దొన్నికోట, 3 గంటలకు పులగంపల్లి, 4 గంటలకు కురు మాల ఈ గ్రామాలలో కార్యకర్తల సమావేశం నిర్వహించినట్లు జె సి ఎస్ కన్వీనర్ గంగిరెడ్డి తెలిపారు. అన్ని గ్రామా ల కార్యకర్తలు, నాయ కులు ఎమ్మెల్యే నిర్వ హించే సమావేశాలను విజయవంతం చేయాలని కోరారు.



# అక్రమబాటలో...
# ప్రైవేటు వైద్యం



మొదటి పేజీ తరువాయి

వస్తే డెంగు మలేరియా టైఫాయిడ్ అనే భయంతో ప్రైవేటు ఆసుపత్రులకు పరుగులు తీస్తున్నారు.

అనంతపురం జిల్లా మరియు మండలంలో ప్రైవేటు ఆసుపత్రిలో నిర్వహిస్తున్న ఎంబీబీఎస్ వైద్యులు వల్లే డయాగ్నస్టిక్ సెంటర్లు, మందులు షాపులు నందు అనుభవం లేని వారు నిర్వహిస్తున్నారు. వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు అన్ని తెలిసి ఉన్న మౌనంగా ఉంటున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. వారికి రాజకీయ నాయకులు అండదండాలు నిండుగా ఉన్నాయని అంటున్నారు. అనంతపురం జిల్లా మరియు మండలం చుట్టపక్కల గ్రామాలు ప్రజలు ఆర్.యం.పి.లు తమ దగ్గరకు వచ్చే రోగులను వైరల్ జ్వరాల పేరుతో భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. అక్కడ అడుగుపెట్టే రోగులకు ఆ పరీక్ష ఈ పరీక్ష అని చుక్కలు చూపిస్తున్నారు. ప్రైవేటు వైద్యులు. నిబంధనలకు విరుద్ధంగా డయాగ్నస్టిక్ సెంటర్లు ఫార్మసీలు నడిపిస్తున్న సంబంధించిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని అంటున్నారు.

కంటి తుడుపు చర్యలులి మధ్యతరగతి, పేదలను దోచుకుంటున్నట్లు పక్క ఆధారాలతో నిబంధనలు విరుద్ధంగా పలు ప్రైవేట్ కార్పొరేట్ ఆసుపత్రులు బయటపడుతున్న, జనం నుండి ఫిర్యాదులు వస్తున్న అధికారులు దాడులు నిర్వహించి అటువంటి వాటిని సీజ్ చేస్తామని చెప్పినప్పటికీ అది కంటితుడుపు చర్యగానే మిగిలిపోతూ ఉంది. తాజాగా ఒక ప్రైవేటు నర్సింగ్ హోమ్ నందు వైద్యం వికటించి వ్యక్తి మృతి చెందితే డాక్టరు శవాన్ని ముందర పెట్టుకొని బేరమాడిన ఘటనలు ఎన్నో జరిగాయి. మృతి చెందిన కుటుంబ సభ్యులకు ఎంతో కొంత డబ్బులు ముట్టజెప్పి డాక్టర్ల మీద కేసులు రాకుండా చేసుకుంటున్నారు. అనంతపురం జిల్లా మరియు మండల పరిధిలో వందల కొద్దీ గుర్తింపలేని డయాగ్నల్ సెంటర్లు ఫార్మాసిస్టులో అనుభవం లేని సిబ్బందిని పెట్టుకొని ప్రైవేటు ఆసుపత్రి నడుపుతున్నాడు. ఇప్పటికైనా దర్యాప్తు సంస్థల నిఘాధికారులు, వైద్య శాఖ ఉన్నతాధికారులు నిబంధన విరుద్ధంగా నడుచుకుంటూ ధనార్జనే ధ్యేయంగా ముందుకు పోతున్న ప్రైవేట్, కార్పొరేట్ ఆసుపత్రులపై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు ప్రజానీకం కోరుతున్నారు.



డోనిముక్కల రోడ్డులోని అక్రమంగా నిర్మించిన బేస్ మట్టాలు

# దొరికినంత దోచుకో... దోచుకుంది అమ్ముకో!

మొదటి పేజీ తరువాయి

**కౌన్సిలర్ కుమారుడి మాయాజాలం**

గుంతకల్లు పట్టణంలోనే ధోని ముక్కల రోడ్డులో ప్రభుత్వం ఎంతోమంది నిరుపేదల కు ఇళ్లపట్టాలను మంజూరు చేసి ఇళ్లను నిర్మిస్తుంది. దాంతో పాటుగా కాలనీల ను ఎంతో అభివృద్ధి చేస్తుంది. దాంతో అక్కడ ప్రస్తుతం ప్రైవేట్ ప్రభుత్వ స్థలాలకు భారీగా విలువలు పెరిగిపోయాయి. అందుకోసం కొందరు అక్రమార్కులు ప్రభుత్వ స్థలాలను దోచుకుంటూ కాసులు కూడబెడుతున్నారు. అందులో భాగంగానే 12వ వార్డు కౌన్సిలర్ చిన్నం పెద్ద వెంకటేశులు కుమారుడు ఎల్లప్ప కూడా అదే విధంగానే అవినీతికి తెర లేపాడు. ధోనిముక్కల రోడ్డు ఇందిరమ్మ కాలనీ వెనుక వైపు గల సర్వే నెంబరు 547–ఎ లో కొంత స్థలాన్ని దోచుకుని వాటిలో 25కుపైగా ప్లాట్లు ఏర్పాటు చేశాడు. అందులో తన కాలనీకి చెందిన కొందరు వ్యక్తులు బంధువులు మరియు బినామీల పేర్లతో అనేక పట్టాలను సృష్టించాడు. ఆ స్థలాల్లో బేస్ మట్టం వరకు ఇళ్ల నిర్మాణం చేపట్టి ప్రస్తుతం వదిలేశాడు కొన్నింటిలో ఇళ్ల నిర్మాణం అలాగే కొనసాగిస్తున్నాడు. అందులో కొన్ని పాత తహశీల్దారు ఫోర్జరీ సంతకాలతో పట్టాలని సృష్టించినట్లు ఆరోపణలు బలంగా వస్తున్నాయి. పట్టాలలో తహశీల్దారు సంతకాలు మరియు సీలు ఉండటంతో కొన్నింటిని కొందరు ఏమీ తెలియక లక్షల్లో ఖర్చు పెట్టి కొనుగోలు చేస్తున్నారు. ఎవరైనా ఏమైనా అడిగితే తన పేరు మీద ఏమీ లేవని తన బంధువులకు తన కాలనీ వాసులకు ప్రభుత్వం అర్హులను గుర్తించి పట్టాలి ఇచ్చినట్లు ఆయన చెబుతున్నాడు. కానీ వాటిలో బినామీల పేర్లతో అన్నింటిని ఈయనే బేస్ మట్టం వరకు వేసి ఇళ్ల నిర్మాణాలు చేపట్టి వాటిని లక్షల్లో అమ్ముకుంటున్నాడు.



12వ వార్డు కౌన్సిలర్ కుమారుడు ఎల్లప్ప

**నోట్**

ఇందిరమ్మ కాలనీలో బినామీల పేర్లతో ఆరేడు ప్లాట్లు ఒకే చోట కలిపి ఘనంగా ఇల్లు నిర్మించాడు. రెవిన్యూ అధికారులు వాటిని ఎవరి పేరు మీద పట్టాలు ఇచ్చారు. అక్కడ ఇతను ఏ విధంగా ఏ అర్హతతో ఇల్లు నిర్మించాడు. వాటిని కొనుగోలు చేశారా లేదా అవి ఇతనివేనా అనేవి పూర్తి వివరాలతో రాబోయే కథనంలో మీ ముందుకు..

**నేను ధోనిముక్కల రోడ్డులోని ఆ స్థలాల్లో ఎవరికీ పట్టాలు ఇవ్వలేదు**

ధోనిముక్కల రోడ్డు ఇందిరమ్మ కాలనీలో నేను వచ్చినప్పటి నుంచి ఎవరికీ పట్టాలి ఇవ్వలేదు. అదేవిధంగా ఎవరికైనా ఇచ్చినటువంటి పట్టాలు క్యాన్సిల్ చేయలేదు. పాత తహసిల్దారు ఫోర్జరీ సంతకాలతో పట్టాలు సృష్టించినట్లు మా దృష్టికి రాలేదు. వీటన్నిటిపై విచారణ చేపిస్తాం.

**ప్రతాప్ రెడ్డి,**
గుంతకల్లు తహశీల్దారు

# ఇదేమి విడ్డూరం!!

**డిసిహెచ్ఎస్‌లో వింత వ్యవహారం**

**నకిలీ సర్టిఫికెట్లు సృష్టించిన ఉద్యోగులకు మళ్లీ పోస్టింగ్**

**ప్రమోషన్లకు అర్హత లేకున్నా ప్రమోషన్లు అందించిన వైనం**

**తూతూ మంత్రంగా విచారణ పూర్తి చేశారని ఆరోపణలు**

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా డిసిహెచ్ఎస్ కార్యాలయంలో వింత వ్యవహారం చోటుచేసుకుంది. నకిలీ సర్టిఫికెట్లను సృష్టించిన ఉద్యోగులకు మంత్రంగా విచారణను పూర్తి చేసి మళ్లీ పోస్టింగ్లను అందించారు. ఈ వ్యవహారం ఇప్పుడు జిల్లా వ్యాప్తంగా హాట్ టాపిక్ గా మారింది. జిల్లా కేంద్రంలో విధులు నిర్వహించే నలుగురు ఉద్యోగులు గతంలో జరిగిన ఉద్యోగ నియామకాలకు సంబంధించి అర్హతలు లేకున్నా డబ్బులు తీసుకొని అనర్హులకు ఉద్యోగాలు ఇప్పించిన సంగతి రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ వ్యవహారానికి సంబంధించి ఉద్యోగులను నలుగురిని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు అంది ఆరు నెలలు గడవకముందే తిరిగి వారిలో ఇద్దరికీ అనంతపురం జిల్లాలో ఉద్యోగాలను కల్పించారు. అంతటితో ఆగకుండా వారికి ఉన్నతాధికారులుగా ప్రమోషన్లు కూడా కల్పించారు. ఇదే మీ వ్యవహారం అంటూ అందరూ నోటి మీద వేలు వేసుకుంటున్నారు. ఏకంగా ఉన్నతాధికారులుగా చలామణి అవుతున్న వారిపై అనేక అవినీతి ఆరోపణలు డబ్బులకు కక్కుర్తి పడి ఉద్యోగాలను అమ్ముకున్న నీచులని పెద్ద ఎత్తున ఆరోపణలు ఉన్న వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హంగా మారింది. వారికి తిరిగి పోస్టింగ్ అందించిన వైనంపై అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ వ్యవహారంలో ఉన్నతాధికారి కీలకంగా వ్యవహరించి లక్షల డబ్బులు చేతులు మారాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. తిరిగి పోస్టింగ్ అనంతపురం జిల్లాలో దక్కించుకున్న ఇద్దరు ఉద్యోగులు జిల్లా కేంద్రంలోని కార్యాలయంలో తిరిగి చక్రం తిప్పేందుకు ఇక్కడే బాగా వేశారని వారే మొత్తం వ్యవహారం చూస్తున్నారని తీవ్ర గందరగోళానికి సృష్టిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. వారికి అనంతపురం కేంద్రంలో ఏమి వ్యవహారం అంటూ అనేక ఉద్యోగులు ప్రశ్నిస్తున్నారు. వీరికి వత్తాసు పలుకుతున్న మరో అధికారి వారి కనుసన్నల్లోనే అర్హత లేకుండా వారికి కూడా అనేక తారుమారు వ్యవహారాలను కొనసాగిస్తున్నారని పెద్ద ఎత్తున డిసిహెచ్ఎస్ పరిధిలో చెప్పుకుంటున్నారు. దీనికి ప్రధాన కారణంగా ఆ ఉద్యోగులు వ్యవహరిస్తున్న నేపథ్యంలో వారి కనుసనలలోనే ఆయన ఈ తతంగాన్ని మొత్తం నడిపిస్తున్నారని చెప్పుకుంటున్నారు. వారు ఇక్కడికి పోస్టింగ్ తెచ్చుకునేందుకు వారిపై విచారణ చేయాల్సిన అధికారి జిల్లా కు సంబంధించిన అధికారి ఉన్నప్పటికీ ఆయన ఈ వ్యవహారాన్ని వదిలేసి వెళ్లిపోవడంతో డి సి హెచ్ ఎస్ పరిధికి సంబంధించిన ఉన్నతాధికారి కేవలం తూ తూ మంత్రంగా విచారణ చేసినట్లు గుసగుసలాడుతున్నారు. వారిని అడ్డుగా పెట్టుకుని జిల్లాకు చెందిన ఉన్నత అధికారి వివిధ అంశాలకు సంబంధించి పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడుతున్నారని ఆరోపణలు గుప్పుమంటున్నాయి. ఈ వ్యవహారం మొత్తం ఉన్నతాధికారులకు తెలిసిన ఆయన వారిని తాను చెప్పినట్లే వింటారని చెప్పుకొస్తున్నారని తెలుస్తోంది. ఈ అంశానికి సంబంధించి డి సి హెచ్ ఎస్ ను సంప్రదించగా ఆయన గత నాలుగు రోజుల నుంచి జూన్ కాన్ఫరెన్స్ లో ఉన్నట్లు కార్యాలయ సిబ్బంది ఆయన ఫోన్ ద్వారా సమాచారం అందించారు. రాష్ట్రంలో ఎక్కడ లేని జూన్ కాన్ఫరెన్స్లో జిల్లాకు చెందిన డీసిహెచ్ఎస్ హాజరవుతున్నారని పెద్ద ఎత్తున ఆరోపణలు ఉన్నాయి. వీరంతా కేవలం ఇష్టానుసారంగా విధులు నిర్వహించే కి తప్ప ఎలాంటి వ్యవహారాలు నడపడం ఆరోపిస్తున్నారు.





# త్వరలో జరిగే ఎన్నికల్లో..
# జగన్‌కు అండగా నిలవాలి

- ఉరవకొండలో సామాజిక సాధికార బస్సు యాత్ర
- వేలాదిగా తరలివచ్చిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలు

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి వైయస్ జగన్ రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టి, బీసీ, మైనార్టీ, అట్టడుగు వర్గాలకు సాధికారత కల్పించి, రాష్ట్రంలో ప్రతి పేదవాన్ని ఆర్థికంగా బలోపేతం చేయాలన్న లక్ష్యంతో పాలన సాగించారని, త్వరలో పేదలకు, పెత్తందారులకు ఎన్నికల కురుక్షేత్రం జరగబోతుందని, బడుగు బలహీన అట్టడుగు వర్గాల వారు వైయస్ జగన్ అండగా నిలవాలని మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి, నియోజకవర్గ పరిశీలకులు, చిత్తూరు జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీనివాసులు,మాజీ మంత్రి శంకర్ నారాయణ, పార్లమెంట్ సభ్యులు తలారి రంగయ్య, పార్టీ జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య, జడ్పీ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ అన్నారు. ఆదివారం నియోజకవర్గ మండల కేంద్రం ఉరవకొండలో సామాజిక సాధికారత బస్సు యాత్ర మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించగా ఈ కార్యక్రమానికి రాష్ట్ర, జిల్లా స్థాయి నుంచి ప్రజా ప్రతినిధులు, నాయకులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. నియోజకవర్గంలోని ఐదు మండలాల నుంచి పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ సందర్భంగా పార్టీ ప్రతినిధులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ రాష్ట్రంలోని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు న్యాయం చేసి వారిని అభివృద్ధి దిశగా నడిపించారని తెలిపారు. వైయస్ జగన్ అమలు చేసిన కార్యక్రమాలతో అన్ని వర్గాల ప్రజలు సామాజిక సాధికారత సాధించి నేడు సమాజంలో





తలెత్తుకొని తిరుగుతున్నారని గుర్తు చేశారు. మీ కుటుంబంలో మేలు జరిగితేనే ఓటు వేయండటూ అడిగే దమ్ము, ధైర్యం ఈ రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్కు మాత్రమే ఉందని అన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాలను అభివృద్ధి పరుస్తూ సామాజిక న్యాయాన్ని సాధించిన ముఖ్యమంత్రి జగన్ మరోసారి రానున్న ఎన్నికల్లో బలపరిచి, వైకాపాను అత్యధిక స్థానాల్లో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాయలసీమ జోనల్ చైర్మన్ ప్రణయ్ రెడ్డి, ఏడిసిసి బ్యాంక్ చైర్మన్ లిఖిత, ఎమ్మెల్సీ బోయ మంగమ్మ, పామిడి వీరాంజనేయులు, ఉర్దూ అకాడమీ చైర్మన్ అహ్మద్, రజక ఫెడరేషన్ చైర్మన్ చాకలి రంగన్న, ఆర్టీసీ రీజినల్ చైర్మన్ మంజుల, కర్నూలు ఎమ్మెల్యే హమీద్ ఖాన్, అనంతపూర్ మేయర్ వసీం, కెవి రమణ, స్థానిక ఎంపీపీ వెలుగొండ నరసింహులు, సర్పంచ్ మీనుగ లలిత, ఉప సర్పంచ్ వన్నప్ప, జడ్పిటిసి పార్వతమ్మ, పార్టీ పంచాయతీ విభాగం జిల్లా అధ్యక్షులు బసవరాజ్, ఎం అశోక్ కుమార్, మాజీ జెడ్పిటిసి తిప్పయ్య, పార్టీ సమన్వయకర్త మూలగిరిపల్లి ఓబన్న, రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్లు కౌడికి గోవిందు, జోగి వెంకటేశులు, బోయ రామాంజనేయులు, ఎంపీటీసీ ఈడిగ ప్రసాద్, వన్నూరు సాబ్, నియోజకవర్గ వ్యాప్తంగా స్థానిక ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## 'సూర్య' క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఏపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఎస్. షానవాజ్

కదిరిటౌన్, మేజర్‌న్యూస్ : 2024 నూతన సంవత్సర సూర్య దినపత్రిక క్యాలెండర్‌ను ఆదివారం ఏపీసీసీ రాష్ట్రప్రధాన కార్యదర్శి కె.ఎస్. షానవాజ్ కదిరి పట్టణంలో వారి కార్యాలయంలో ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సూర్య దినపత్రిక యాజమాన్యం ముద్రించిన క్యాలెండర్ చాలా బాగుందని, పత్రికా యాజమాన్యం, బ్రాంచ్ మేనేజర్‌లకు అభిందనలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. సూర్య దినపత్రిక నిజాలను నిర్భయంగా ప్రచురిస్తోందని, అంతే కాకుండా గ్రామీణ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రచురిస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతున్న 'సూర్య' పత్రికకు ధన్య వాదాలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. రానున్న రోజులలో సూర్య మరింతగా దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కదిరి సూర్య ఆర్‌సీ ఇన్‌చార్జ్ ఫారుక్, పాత్రికేయులు మాధవ్, రొద్దం విజయ్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అష్రఫ్, మైనార్టీ అధ్యక్షులు షౌకత్, యూత్ అధ్యక్షులు అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వ నిర్లక్ష్యం తగదు

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం తగదని ఆ ఉద్యోగుల జేఏసీ జిల్లా చైర్మన్ విజయ్ పేర్కొన్నారు. జిల్లా కలెక్టరేట్ ఎదుట సమగ్ర శిక్ష ఉద్యోగులు చేపట్టిన సమ్మె ఆదివారం 19వ రోజు కొనసాగింది. ఈ సందర్భంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యోగులందరూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకే సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని కోరుతున్నామన్నారు. అయితే ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తూ సమ్మె చేస్తున్న ఉద్యోగులను భయభ్రాంతులకు గురి చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యాశాఖలో సంక్షేమ పథకాలు చేరవేయడంలో కీలకంగా వ్యవహరిస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులందరిని రెగ్యులర్ చేసి ఉద్యోగ భద్రత కల్పించి ఎస్సార్ పాలసీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమ్మెకు సిఐటియు అధ్యక్ష ,కార్యదర్శులు సిపిఎం నగర కార్యదర్శి ఆర్ వి నాయుడు మద్దతు తెలియజేశారు.కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు డేటా ఎంట్రీ ఆపరేటర్లు, ఎంఐఎస్ కోఆర్డినేటర్లు, మండల లెవెల్ అకౌంటెంట్లు, సి ఆర్ పి లు, మెసెంజర్లు సైట్ ఇంజనీర్లు, డిపిఓ సిబ్బంది సిబ్బంది ఉద్యోగులు పాల్గొన్నారు. డేటాఎంట్రీ ఆపరేటర్ నవీన్,ఓబులేసు, సిఆర్పిలు రాము , అంబరీష్ , రామాంజినేయులు, ఎం ఐ ఎస్ సునీత, చందన,మండల్ లెవెల్ అకౌంటెంట్ వినయ్ ,శ్రీదేవి ,మెసెంజర్ అరుణ , తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి పెద్దారెడ్డిని కలిసిన వైఎస్ఆర్సిపి నాయకులు

చిలమత్తూరు, మేజర్ న్యూస్ : ఆదివారం పుంగనూరులో రాష్ట్ర మంత్రి వర్యులు పెద్దిరెడ్డి రామచంద్ర రెడ్డిని కొండూరు వేణుగోపాల్ రెడ్డి, రామక్రిష్ణ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, చిలమత్తూరు వైస్సార్సీపీ సీనియర్ నాయకులు ఆర్ రాజారెడ్డి, శెట్టిపల్లి జగన్మోహన్ రెడ్డి, నాగరాజు యాదవ్, కనిశెట్టిపల్లి శంకరప్ప, వైస్ ఎంపీపీ బయప్ప, నాగరాజు స్వామి, జనార్దన్ రెడ్డి, కోడూరు మాజీ సింగల్ విండో నరసింహ రెడ్డి, కొండప్పలు కలవడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రితో పలు అభివృద్ధి కార్యక్రమాలుపై చర్చించడం జరిగింది.



## విద్యుత్ షాక్‌తో కార్మికుడి మృతి..

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని గౌసల్వర వాటర్ సర్వీసింగ్ సెంటర్లో జరిగిన విద్యుత్ ప్రమాదంలో విద్యుత్ షాక్ తో కార్మికుడు మృతి చెందిన సంఘటన ఆదివారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి నగరంలోని కళ్యాణదుర్గం బైపాస్ రోడ్డు కు చెందిన జనార్ధన్ (20) అనే కార్మికుడు పనిచేస్తున్నాడు. ఆదివారం మధ్యాహ్నం వాటర్ సర్వీసింగ్ చేసేందుకు విద్యుత్ ఆన్ చేయగా అందుకు సంబంధించిన గన్ ఒకటి బయట మరోటి లోపల ఉండటంతో అందులో విద్యుత్ ప్రసరించడం ద్వారా విద్యుత్ షాక్ కు గురయ్యాడు. గమనించిన స్థానికులు అతనిని అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆసుత్రిలోని మార్చురీకి తరలించారు. పోలీసుల కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



# నాయకత్వాన్ని...పార్టీని చూసి ఓటు వేయండి

- రాత్రింబవళ్లు మీకు అండగా ఉన్న నాయకుడికి మద్దతు పలకండి
- కదిరి టిడిపి ఇన్‌చార్జ్ కందికుంట సమక్షంలో భారీగా చేరికలు

కదిరి, మేజర్‌న్యూస్ : నియోజకవర్గ ప్రజలు రానున్న ఎన్నికలలో సమర్థవంతమైన నాయకుడికి, వారి నాయకత్వాన్ని.. పార్టీని చూసి ఓటు వేయాలని కదిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ కందికుంట వెంకటప్రసాద్ పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలోని ఆయన స్వగృహంలో నంబులపూలకుంట మండలం లోని పి. కొత్తపల్లి పంచాయతీ ఎగువపల్లి, దిగువపల్లి, దళితవాడకు చెందిన 50 కుటుంబాల వైసీపీ నాయకులు, కార్యకర్తలు టిడిపి ఇన్‌చార్జ్ కందికుంట సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. పార్టీలోకి చేరిన వారికి కందికుంట పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. అనంతరం ఇన్‌చార్జ్ కందికుంట మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుందని, తెదేపా ప్రభుత్వం వచ్చిన వెంటనే నియోజకవర్గంలో ప్రజల నమ్మకాన్ని నిలబెట్టడంతో పాటు వారి సమస్యలను పరిష్కారం, ప్రజల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. తాను ప్రజలకు ఒక్కటే చెబుతున్నానని, మతాలను చూసి ఓటు వేయవద్దని, సమర్థవంత నాయకుడికి ఓటు వేయాలని పిలుపునిచ్చారు. మీకోసం రాత్రిబవళ్లు కష్టపడి పనిచేసే స్థానిక నాయకత్వాన్ని చూసి, ఆలోచన చేయాలని కోరారు. సోషల్ మీడియా వచ్చిన సఫాలజిస్టులు వచ్చాక అనేక అడ్డదారులలో రాజకీయ లబ్ది కోసం అసత్య ప్రచారాలు చేస్తారని, మతోన్మాదాన్ని రెచ్చగొట్టడం, సోషల్ మీడియాను వేదికగా చేసుకొని అడ్డమైన రాతలు రాయడం చేస్తారని, ఇవన్నీ చేసి గత సార్వత్రిక ఎన్నికలలో లబ్ది పొందారన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం పాటుపడే వారిని, అనునిత్యం నియోజకవర్గం కాపాడుకోవాలని భావించేవారిని, పూర్తి స్థాయిలో అవగాహన ఉన్న వారిని బలపరచాలని, ప్రత్యేకంగా ముస్లిం మైనార్టీ సోదరులను కోరుతున్నట్లు పేర్కొన్నారు. ఈసారి జరిగే ఎన్నికలు ఈ నియోజకవర్గానికి ప్రత్యేక ఎన్నిక అని, కదిరి నియోజకవర్గం ఏర్పడినప్పటి నుంచి నాయకుడు వరుసగా పోటీ చేసిన దాఖలాలు లేవని ఈ సారి మాత్రమే కచ్చితంగా నియోజకవర్గంలో తన పేరునా రాబోతోందని తెలిపారు. ఇన్ని సంవత్సరాలు అనేక ఒడిదుడుకులు, ఇబ్బందులు, అవమానాలు ఎదుర్కొన్నా కూడా నమ్మినటువంటి సిద్ధాంతాలు, నమ్మిన ప్రజలు, నాయకులు, కార్యకర్తలు వదిలిపెట్టి పోలేదని, ప్రజల మీద ప్రేమ, నియోజకవర్గ ప్రజలపై ఎంత ప్రేముందో ప్రజలతో పాటు ముఖ్యంగా ముస్లిం మైనార్టీ ప్రజలు అర్థం చేసుకోవాలని కోరారు. ఇది చాలా మంచి సమయం ప్రజలు ఆలోచించాలని, ఈ ప్రభుత్వం ఉద్యోగులకు జీతాలు కూడా ఇవ్వని స్థితిలో ఉందని, అంగన్వాడీలపై ఎస్మా ప్రయోగించి పరిస్థితులు రాష్ట్రంలో ఉన్నాయని, ఈ రాక్షస పాలనను తుద ముట్టించాలంటే అన్నికులాలు, అన్ని మతాల వారు, అన్ని వర్గాల వారు తెదేపాను గెలిపించుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు చంద్రశేఖర్ నాయుడు, ఆంజినప్ప నాయుడు, నరసింహులు, రమణారెడ్డి, బాలిరెడ్డి, ఆదినారాయణ, శంకర్, ఇతర నాయకులు, కార్యకర్తలు పార్టీలోకి చేరిన వారున్నారు.



## ఘనంగా పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

చెన్నేకొత్తపల్లి(మేజర్ న్యూస్) స్థానిక జడ్.పి. హెచ్.ఎస్ పాఠశాల లో గత 1999-2000 సంవత్సరం నందు పదవ తరగతి చదివిన విద్యార్థుల అపూర్వ సమ్మేళనం లో భాగంగా ఆదివారం పూర్వ విద్యార్థులు, విద్యార్థినిలు కలిసి అప్పట్లో విద్యను బోధించిన తమ గురువులను స్థానిక న్యామద్దల రోడ్ సర్కిల్ నుండి మేళ తాళాల మధ్య భాజా భజంత్రీల నడుమ ఊరేగింపుగా జడ్పీహెచ్ఎస్ పాఠశాల వరకు వెళ్లి పాఠశాల నందు ఏర్పాటుచేసిన పూర్వపు విద్యార్థులు ఈ యొక్క అపూర్వ కలయికను ఎంతో అనురాగంగా ఒకరినొకరు పరిచయం చేసుకొని నేటి వారి యొక్క పరిస్థితులను వివరిస్తూ ఆనాటి తమ గురువుల యొక్క ఆశీర్వాదాలు పొందారు. గురువులు మాట్లాడుతూ ఇప్పటికి 24 సంవత్సరాల క్రిందట తాము విద్యాబుద్ధులు నేర్పిన పిల్లలు ఈనాడు ఒక్కొక్కరు ఒక్కొక్క తమకు అనువైన మంచి స్థానంలో ఉండడం తమకు ఎంతో సంతోషమన్నారు.





## అంగన్‌వాడీ కార్మికులపై ఎస్మా చట్ట ప్రయోగం దుర్మార్గం

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : రాష్ట్రంలో అంగన్ వాడి కార్మికులు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం చేస్తున్న శాంతియుత ఆందోళనను, సమ్మెను అణిచివేయాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఎస్మా చట్టాన్ని ప్రయోగించటాన్ని, ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ తీవ్రంగా ఖండిస్తున్నదని ఐలు అధ్యక్షులు వీరయాధవ్,కార్యదర్శి యమ్. సతీష్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎస్మా చట్టాన్ని అంగన్ వాడి కార్మికులపై ప్రయోగించడం చట్ట వ్యతిరేకం, రాజ్యాంగ విరుద్ధమని తెలిపారు. కార్మిక వ్యతిరేక, ప్రజాస్వామ్య వ్యతిరేక చర్యలకు స్వస్తి పలికి అంగన్వాడీల సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించి, గతంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను, సుప్రీమ్ కోర్ట్ వారు ఇచ్చిన తీర్పుల ప్రకారం గ్రాట్యుటి అమలు పరచాలని డిమాండ్ చేశారు.

# మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల డిమాండ్లను పరిష్కరించాలి

**రాయదుర్గం టౌన్ న్యూస్ :** మున్సిపాలిటీలో ఇంజనీరింగ్ విభాగంలో పనిచేస్తున్న కార్మికులకు స్కిల్డ్ సెమి స్కిల్డ్ వేతనాలను, హెల్త్ అలవెన్స్‌లను ఇవ్వాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి బి మల్లికార్జున డిమాండ్ చేశారు. ఆదివారం మున్సిపల్ కార్మికుల చేపట్టిన రాష్ట్ర వ్యాప్తంగా నిరవధిక సమ్మె 13వ రోజుకు చేరుకుంది. 13వ రోజు నిరసన కార్యక్రమంలో భాగంగా కార్మికులతో కలిసి పాత బస్టాండ్ ముందర మానవహారాన్ని ఏర్పాటు చేసి తమ న్యాయమైన సంస్థలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలంటూ నినాదాలు చేస్తూ నిరసన చేపట్టారు. ప్రభుత్వం ఇప్పటివరకు మున్సిపల్ యూనియన్ రాష్ట్ర నాయకత్వంతో మూడుసార్లు చర్చలు జరిపినప్పటికీ ఈ చర్చల్లో మున్సిపల్ కార్మికుల యొక్క న్యాయమైన సమస్యలను పరిష్కరించేందుకు చొరో చూపకపోవడం బాధాకరమని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి గారు మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీ ప్రకారంగా తక్షణమే రెగ్యులర్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని అదేవిధంగా ఇంజనీరింగ్ కార్మికులకు పారిశుద్ధ కార్మికులతో పాటు సమానంగా వేతనాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఈ డిమాండ్లపై సానుకూలంగా స్పందించే వరకు ఈ సమ్మెను ఇలాగే కొనసాగిస్తామని అవసరమైతే ఈ పోరాటాన్ని మరింత చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ నాయకులు మల్లేష్, ఎర్ర స్వామి, అల్లా ప్రకాష్, ఆదిలక్ష్మి, వన్నూరమ్మ ఇంజనీరింగ్ వర్కర్ యూనియన్ నాయకులు తిప్పేరుద్ర మైలారప్ప నరసింహులు నాగరాజు శ్రీనివాసులు , పారిశుధ్య ఇంజనీరింగ్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



# చేనేత పరిశ్రమను కాపాడుకోకపోతే మనుగడే లేదు

**-వైసిపి ప్రభుత్వం తీరు వల్లే చేనేత పరిశ్రమ అధోగతి**
**-ధర్మవరానికి పరిటాల శ్రీరామ్ అండగా ఉంటారు పార్థసారథి**
**-ప్రజల నుంచి పాదయాత్రకు భారీ స్పందన**

**ధర్మవరం మేజర్ న్యూస్** : ధర్మవరానికి గుండెకాయ లాగా నిలిచిన చేనేత పరిశ్రమను కాపాడుకోకుంటే.. ఇక ధర్మవరానికి మనుగడే ఉండదని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ పేర్కొన్నారు. ధర్మవరం చీరలు అంటే ప్రపంచంలోనే ఒక ప్రత్యేక గుర్తింపు ఉందని కానీ అది రోజు రోజుకు మసకబారుతోందని శ్రీరామ్ అన్నారు. నాలుగవ రోజు పాదయాత్రలో భాగంగా ఆదివారంఆయన పలు కాలనీల్లో విస్తృతంగా పర్యటించారు. 9వ వార్డు శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం నుంచి, దిగువ గేరి, బడేసాహెబ్ వీధి, బోయ వీధి, మార్కెట్ వీధి, దర్గా వీధి, లోనికోట, యాదవ వీధి, 16వ వార్డు వరలక్ష్మి థియేటర్ వరకు పాదయాత్ర సాగింది. మొత్తం 8వార్డులలో పాదయాత్ర జోరుగా సాగింది. అన్ని కాలనీల్లోనూ శ్రీరామ్ కు ఘన స్వాగతం లభించింది. స్థానిక కార్యకర్తలే కాకుండా ప్రజలు కూడా పెద్ద ఎత్తున తరలివచ్చి శ్రీరామ్ కు స్వాగతం పలికారు. ముఖ్యంగా కాలనీలో రేషన్ కార్డులు, పింఛన్లు, ఇంటి పట్టాలు, డ్రైనేజీ, రోడ్ల సమస్యల గురించి శ్రీరామ్ దృష్టికి తీసుకొచ్చారు. ఓవైపు బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహిస్తూనే మరోవైపు ప్రజా సమస్యలు తెలుసుకుంటూ శ్రీరామ్ ముందుకు సాగారు. ఎమ్మెల్యే కేతిరెడ్డికి



చేనేత కార్మికుల సమస్యలు పట్టవు కానీ ధర్మవరంలో దందాలు మాత్రం బాగా చేస్తారని విమర్శించారు.

**ధర్మవరం ప్రజలకు శ్రీరామ్ అండగా ఉంటారు : పార్థసారథి**

పరిటాల శ్రీరామ్ చేపట్టిన పాదయాత్రలో నాలుగవ రోజు హిందూపురం పార్లమెంటు టిడిపి అధ్యక్షుడు పార్థసారథి పాల్గొన్నారు. శ్రీరామ్ తో పాటు కాలనీలలో ఆయన కూడా పాదయాత్రలో పాల్గొన్నారు. శ్రీరామ్ చేపట్టిన పాదయాత్రకు ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో కమతం కాటమయ్య, పని కుమార్, పురుషోత్తం గౌడ్, కొత్తపేట ఆది, భీమినేని ప్రసాద్ నాయుడు, బొట్టు కిష్ట, రాంపురం శీనా , డాక్టర్ దలవాయి కుల్లాయప్ప, వరదరాజులు తదితరులు పాల్గొన్నారు.

# పలువురికి ఆర్థిక సహాయం చేసిన గోనుగుంట్ల

**ధర్మవరం మేజర్ న్యూస్ :** ధర్మవరం పట్టణంలో,పలు సమస్యలతో మరణించిన కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ భరోసా కల్పించారు. ఆదివారం పట్టణంలోని ఆయా కుటుంబాలకు వెళ్లి పరామర్శించి పార్టీ సాయం అందజేశారు. సూరి అన్న ఆర్థిక సహాయ భరోసా కార్యక్రమంలో భాగంగా శివానగర్‌కి చెందిన పి.చౌడమ్మ,షేక్ మహబూబ్ బాషా,పోలా రామాంజినేయులు,కేశవానగర్‌కి చెందిన నామ రామాంజి నేయులు, వనం శ్రీనివాసులు,సంజయ్ నగర్ కి చెందిన బాలాజీ, కే పి టి స్ట్రీట్ కి చెందిన చిన్నంశెట్టి సుభద్రమ్మ, లక్ష్మమ్మ, ప్రకాష్, నాగాలబావి వీదికి చెందిన శ్రీనివాసులు, అనంత పద్మస్వామి నగర్ కి చెందిన కార్తీక్,రమేష్, తిమ్మప్ప,గార్లు పలు సమస్య లతో మరణించడంతో వారి కుటుంబాలను పరామర్శించి, ఒక్కొక్కరికి రూ.15,000చొప్పున అలాగే ధర్మవరం కి చెందిన లచ్చి ప్రమా దంలో గాయపడంతో వైద్య ఖర్చులకు రూ.10,000 చొప్పున మొత్తం రూ.2,05,000 ఆర్థిక సహాయం అందజేశారు.



# సంక్రాంతి పండుగకోసం ముగ్గుల పోటీలు

**రొద్దం, మేజర్ న్యూస్ :** సంక్రాంతి పండుగ పురస్క రించుకొని టింబక్టు కలెక్టివ్ చిగురు కార్యక్రమం ఆధ్వర్యంలో ఆదివారం అనంతశక్తి ఆవరణంలోని డివైఆర్‌సి వెదికగా ముగ్గుల పోటీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా చిగురు కో ఆర్డినేటర్ వై రామున్న మాట్లాడుతూ తెలుగు ప్రజలకు సంక్రాంతి పండుగ సాంప్రదాయంగా గొప్ప పండుగగా జరుపుకుంటారు. రైతులకు పంటలు పండి కొత్త ధాన్యం ఇంటికి వచ్చిన సందర్భంగా భోగి మంటలు, రంగ వల్లులు, హరిదాసులు గంగిరెద్దులు పూర్వం నుండి సాంప్రదాయంగా మన సంస్కృతిని ప్రతిబింబించే పండుగ ఇది, దీన్ని పిల్లలు తెలుసుకోని, కొనసాగించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. బాగా ప్రదర్శించిన పిల్లలకు బహుమతులను ప్రదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిగురు కార్యకర్త రాధాదేవి, అనంతశక్తి సిఇఓ లావణ్య, మాధవి, నరసింహమూర్తి, శిరీష, మోహన్, రాధిక, 60మంది మపిల్లలు పాల్గోన్నారు.



# పేదలకు వైద్యం చేయటంలో తృప్తి ఉంది

**- యువర్ ఫౌండేషన్ అధ్యక్షులు**
**శీలా నాగేంద్ర, కార్యదర్శి జయరాం**

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పేదలకు వైద్య సేవ చేయుటలో ఎంతగానో తృప్తి ఉందని యువర్ ఫౌండేషన్ అధ్యక్షులు శీలా నాగేంద్ర, కార్యదర్శి జయరాం, కోశాధికారి బండి నాగేంద్ర పేర్కొన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఆదివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఉచిత కంటి వైద్య శిబిరంను క్యాంపు చైర్మన్ నేత్రాలయ ఐ క్లినిక్- శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ ఈ ఉచిత కంటి వైద్య శిబిరం యువర్స్ ఫౌండేషన్ వారి సౌజన్యంతో, పుష్పగిరి కంటి ఆసుపత్రి - కడప వారిచే నిర్వహించడం జరిగిందని తెలిపారు. 50 మంది రోగులు కంటి ఆపరేషన్లకు ఎంపిక కావడం జరిగిందన్నారు.కంటి శుక్లములు గల వారికి ఉచితంగా పరీక్షలు



నిర్వహించి, అర్హులైన వారికి ఆరోగ్యశ్రీ/ ఈహెచ్ఎస్ నిబంధనల ప్రకారం ఆపరేషన్లు చేయబడునని తెలిపారు. కంటి ఆపరేషన్లకు ఎంపికైన వారికి ఉచితంగా ఆపరేషన్లు కూడా నిర్వహిస్తామని తెలిపారు. ఈ శిబిరానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ బి.వి సుబ్బారావు హాజరు కావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పోలా ప్రభాకర్, పిఆర్ఓ- రాధాకృష్ణ, రమేష్ బాబు, కేశవరెడ్డి, చాంద్ బాషా, సుకుమార్ , నాగార్జున, కోటేశ్వరరావు, నామాల శీన తదితరులు పాల్గొన్నారు.

# కర్నాటక మద్యం స్వాధీనం - వ్యక్తి అరెస్టు

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల సిఐ ఎం సుబ్బరాయుడు తన సిబ్బందితో మండలంలోని పాలసముద్రం క్రాస్ వద్ద ఎన్‌హెచ్ - 44 హైవే రోడ్డులో వాహనాలు తనిఖీ నిర్వహించడం జరిగింది. ఈ తనిఖీలో కర్నూలు జిల్లా తుగ్గలి మండలం శబలాపురం గ్రామానికి చెందిన తలారి రంగస్వామి అను అతను బెంగుళూరు నుంచి ఒక తెల్ల కారులో కర్ణాటకకు చెందిన మద్యంను తెల్లటి సంచిలో బాక్స్ లు పెట్టుకొని వెళుతున్నాడు. అతని వద్ద కర్ణాటక రాష్ట్రనికి చెందిన ఒర్జినల్ చాయిస్ విస్కీ (90ఎంఎల్) అను ఇంగ్లీష్ అక్షరములు గల 2400 మద్యం టెట్రా ప్యాకెట్లు మరియు ఒక ఇండికా కారును పరిశీలించగా, దాని రిజిస్ట్రేషన్ నంబరు ఎపి-26-ఎజె-0004 గా ఉండి సదరు వ్యక్తిని అరెస్ట్ చేసి కోర్ట్‌కు పంపడం జరిగిందన్నారు.



# అనారోగ్యంతో ఉన్న వ్యక్తికి ఆర్థిక సాయం చేసిన సవితమ్మ

**రొద్దం, మేజర్ న్యూస్ :** రొద్దం మండలం ఆర్ లోచర్ల గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యుడు హరిజన నరసింహులు అనారోగ్యంతో బాధపడుతూ ఉండగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకుని వైద్య ఖర్చులకోసం ఆర్థిక సహాయం అందం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చంద్రమౌళి, మాజీ ఎంపీపీ నరసింహులు, మాజీ ఎంపీటీసీ మైలారప్ప, ఐటీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డి వారి మంజునాథ్, మబ్బుషా లోచర్ల మురళి, చంద్ర, తదితరులు పాల్గోన్నారు.



# ఎస్మా జి.ఓ ప్రతుల దహనం



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** తమ న్యాయమైన హక్కుల సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా గత 27 రోజులుగా ఆందోళన కార్యక్ర మాలు నిర్వహిస్తున్న అంగన్వాడీల సమ స్యలను ప్రభుత్వం పరిష్కరించకపోగా, అత్యవసర సేవల పేరిట ఎస్మా చట్టాన్ని ప్రయోగించడం దారు ణమని, ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిరసనగా ప్రభుత్వం జారీ చేసిన ఎస్మా చట్ట ప్రతులను దగ్ధం చేసి అంగన్వాడీలు తమ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు ఆటో పెద్దన్న మాట్లా డుతూ చాలీచాలని వేతనాలతో బాలిం తలు, గర్భవతులు, చిన్నారులకు సకాలంలో పౌష్టి కాహారం, వైద్య సేవలు అందిస్తున్న అంగ న్వాడీల న్యాయమైన సమస్యలను పరిష్క రించడానికి ప్రయ త్నించకపోగా కఠిన చట్టాల పేరిట బెదిరిం పులకు దిగడం దారు ణమన్నారు. అంగ న్వాడీల న్యాయమైన హక్కుల సాధన కోసం మరింత ఉధృతస్థా యిలో పోరాటాలు చేస్తామని హెచ్చ రించారు. ఈ కార్య క్రమంలో సిఐటియు నాయకులు బండల వెంకటేష్, బాబు, రజియా, ఇందుమతి, పలువురు అంగన్వాడీ కార్యకర్తలు ఆయాలు పాల్గొన్నారు.

# అంగన్వాడీల సమస్యలు పరిష్కారం చేతకాకనే ఎస్మా ప్రయోగం

**- ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు**

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** అంగన్వాడీల సమస్యలను ప్రభుత్వం పరిష్కారం చేయడానికి చేతకాకనే యశ్మ ప్రయోగం చేసిందని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీలు గత 27 రోజులుగా న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని ఇచ్చిన హామీని అమలు చేయాలని సమ్మె చేయడం న్యాయమేనని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలని, తెలంగాణలో కంటే వెయ్యి రూపాయలు అధికంగా జీతాలు పెంచుతామని హామీ ఇచ్చి నాలుగున్నర సంవత్సరాలు గడిచిన అమలుపరచుకుపోవడం దారుణమని తెలిపారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం 26 వేల రూపాయలు కనీస వేతనం ఇవ్వాలని, గ్రాజువిటీ అమలు చేయాలని, అంగన్వాడీలకు ఈ ఎస్ ఐ, పి ఎఫ్ అమలు చేసి, పెన్షన్ పథకాన్ని కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ప్రస్తుతం ప్రవేశపెట్టిన యస్మాను ప్రభుత్వం విరమించుకోవాలని లేదంటే ప్రభుత్వమే మూల్యము చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు వెంకటస్వామి, వెంకట నారాయణ ,పోలా లక్ష్మీనారాయణ, శ్రీనివాసులు, సిఐటియు నాయకులు ఆదినారాయణ, అంగన్వాడి యూనియన్ నాయకులు గోవిందమ్మ, మాంచాలని దేవి,చంద్రకళ పాల్గొన్నారు.



## ప్రమాదకరంగా విద్యుత్ స్తంభం



బుక్కపట్నం మేజర్ న్యూస్ : బుక్కపట్నం మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా విద్యుత్ స్తంభం ప్రమాదకరంగా మారింది. ఈ విద్యుత్ స్తంభానికి ముళ్ళ చెట్లు విద్యుత్ తీగలకు అల్లుకోవడం వల్ల వర్షాలు వచ్చినప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందో తెలియని పరిస్థితిలు నెలకొన్నాయి ఆర్టీసీ బస్టాండ్ నుండి వాల్మీకి రామాలయం గుడి వరకు విద్యుత్ తీగలకు మొక్కలు అల్లుకున్నాయి బస్టాండ్ పరిసర ప్రాంతమైన రహదారి కావడంతో నిత్యం వందల సంఖ్యలో వాహనదారులు మరియు స్కూల్ విద్యార్థులు రాకపోకలు సాగిస్తుంటారు ఏదైనా తప్పిదం జరిగితే బాధ్యులు ఎవరు అని ఆలోచించాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ఎటువంటి ప్రమాదం జరగకముందే అధికారులు స్పందించి ముళ్ళ చెట్లు వంగి ఉన్న విద్యుత్ స్తంభం సమస్య పరిష్కరించాలని పలువురు కోరుతున్నారు.

## రెడ్డి సంఘం నాయకుడు నరేష్ కుమార్‌రెడ్డి అరెస్టు అవాస్తవం

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా రెడ్డి సంఘం నాయకుడు నరేష్ కుమార్ రెడ్డి అరెస్ట్ పూర్తి అవాస్తవమని జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఆదివారం మాట్లాడుతూ ప్రొసీజర్ ప్రకారం పర్మిషన్ తీసుకుని విగ్రహ ఆవిష్కరణ చేసుకోమని రాతపూర్వకమైన సూచనలు చేశాం అంతే అని తెలిపారు. ఎలాంటి అరెస్టు చేయలేదు అని అన్నారు. కేసు నమోదు చేయలేదన్నారు. జిల్లాలో ఎక్కడైనా ప్రభుత్వ స్థలాల్లో ప్రముఖుల విగ్రహాలు ఏర్పాటు చేయాలనుకుంటే ప్రభుత్వం నుండీ పర్మిషన్ తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. అవాస్తవాలు ప్రచారం చేస్తే చట్టపరమైన చర్యలుతీసుకుంటాం అని తెలియజేశారు.

## బంద్రేపల్లి గ్రామంలో బీసీల భరోసా బాట



రొళ్ల, మేజర్ న్యూస్ : రొళ్ళ మండలం ఎం రాయపురం గ్రామపంచాయతీ పరిధిలోని ఆదివారం టీడీపీ ఆధ్వర్యం లో బంద్రేపల్లి గ్రామంలో బీసీల భరోసా బాట నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కుంచిటిగా ఒక్కలిగా సాధికార సమితి అధ్యక్షులు వి ఎం పాండురంగప్ప ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అంటే బీసీల పార్టీ బీసీలు అంటే తెలుగుదేశం అనే నినాదంతో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న బీసీలకు భరోసా కల్పించడానికి ప్రతి గ్రామ గ్రామానికి ప్రతి గడప గడపకు వెళుతున్నమన్నారు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వం బీసీలకు అండగా ఉండి బీసీలకు అన్ని కార్యక్రమాలు నిర్వహించాం. ప్రస్తుతం గత నాలుగున్నర సంవత్సర కాలంలో ఈ సైకో ప్రభుత్వం బీసీలను ఎలా వేధించిందో అందరికి తెలుసు అన్నారు. బీసీలకు జరిగిన అన్యాయంపై ప్రతి బీసీ కులస్తులకు కరపత్రాల ద్వారా గ్రామ గ్రామాన వాడవాడలా వివరిస్తున్నామన్నారు. తిరిగి ప్రస్తుతం రాబోయే ఎన్నికల్లో మడకశిర నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ అత్యధిక మెజార్టీతో తెలుగుదేశం అభ్యర్థిని గెలిపించుకోవలసిన బాధ్యతఅందరి పై ఉందన్నారు. అలాగే నారా చంద్రబాబునాయుడు గారిని ముఖ్యమంత్రి చేసే వరకు ప్రతి బీసీ కులస్తులు బీసీ నాయకులు కంకణం కట్టుకొని మూడు నెలల పాటు సైనికులుగా పనిచేయాలన్నారు. ఈ సందర్భంగా ఆయన వివరించారు. ఈ కార్యక్రమానికి తాలూకా రైతు ప్రధాన కార్యదర్శి రామచంద్రప్ప, డైరీ నర్సాగౌడ్, సీనియర్ నాయకుడు ఎస్ తిమ్మప్ప, బండి రమేష్ కెంపన్న, జయ లక్ష్మమ్మ, తిమ్మక్క రత్నమ, తెంపమ్మ, లలితమ్మ తిమ్మక్క రఘునాథప్ప చంద్రప్ప,నాగరాజ్, నారాయణప్ప, హనుమంతరాయప్ప,లక్ష్మప్ప, రామప్ప,రంగనాథప్ప,గీతమ్మ, జయ లక్ష్మమ్మ,అశ్వత్, నారాయణ,తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అధికార భాషా సంఘం అధ్యక్షుడు నేడు లేపాక్షికి రాక



పుట్టపర్తి మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం అధ్యక్షులు విజయబాబు నేడు లేపాక్షికి రానున్నట్టు జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు ఓ ప్రకటనలో తెలిపారు. అధికార భాషా సంఘం అధ్యక్షులు విజయవాడ నుండి రైలు లో బయలుదేరి 8 వ తేదీ ఉదయం అనంతపురం ఆర్ అండ్ బి అతిథి గృహమునందు చేరుకుంటారని, అక్కడి నుంచి రోడ్డు మార్గంలో బయలుదేరి లేపాక్షి ఆలయానికి ఉదయం 9:30 గంటలకు చేరుకొని మధ్యాహ్నం 12 గంటల వరకు ఆలయంలో ప్రత్యేక పూజలలో పాల్గొంటారన్నారు. అనంతరం రోడ్డు మార్గం ద్వారా అనంతపురంకు బయలుదేరి వెళ్తారని జిల్లా కలెక్టర్ తెలిపారు.

## ఇంటింటికి పంపిణీ చేస్తున్న అయోధ్య శ్రీరాముని అక్షింతలు



అగళి మేజర్ న్యూస్ : అయోధ్య శ్రీరాముని అక్షింతలను ఇంటింటికి వెళ్లి పంపిణీ చేశారు. జనవరి 22 న అయోధ్య లో శ్రీరాముని మూల విరాట్ విగ్రహాన్ని ప్రతిస్టాపన చేయనున్న నేపథ్యంలో గ్రామాల్లో ప్రతి ఇంటిలోను శ్రీరామునికి పూజలు నిర్వహించి అక్షింతలను శ్రీరామునికి చిత్రపటానికి వేసేలా ప్రజలకు శ్రీరాముని భక్తులు అవగాహనా కల్పిస్తున్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి అక్షింతలను పంపిణీ చేశారు. ఈ అక్షింతల పంపిణీ కార్యక్రమంలో కేజీఏ గుప్తా కళాశాల కార్యదర్శి గోవిందప్ప, సీనియర్ బిజెపి నాయకులు ఈరచిక్కప్ప, అడ్వకేట్ ఉమేష్ తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# సర్వ శిక్ష ఉద్యోగుల పట్ల ప్రభుత్వ మొండి వైఖరి విడనాడాలి

పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ : సర్వ శిక్ష ఉద్యోగుల పట్ల ప్రభుత్వం మొండి వైఖరి విడనాడాలని, సర్వ శిక్ష ఉద్యోగుల సంఘం శ్రీ సత్యసాయి జిల్లా జేఏసీ అధ్యక్షులు ఓబిరెడ్డి పేర్కొన్నారు. 19వ రోజు సమ్మెలో భాగంగా విద్యాశాఖ సమగ్రశిక్ష కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల ఫెడరేషన్ జేఏసీ ఆధ్వర్యంలో న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ఉద్యోగులు పెద్ద ఎత్తున పుట్టపర్తి లోని ఆర్డిఓ కార్యాలయం ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జేఏసీ జిల్లా అధ్యక్షులు ఓబిరెడ్డి మాట్లాడుతూ విద్యాశాఖలో గత 20సంవత్సరాల నుండి పనిచేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని ఇప్పటికైనా ప్రభుత్వ మొండివైఖరి విడనాడాలని, ఉద్యోగ సమస్యలు పరిస్కారం కోసం ఆలోచించాలని కోరారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి, ఈఎస్ వెంకటేష్ మాట్లాడుతూ సమగ్రశిక్ష రాష్ట్ర పథక అధికారి శ్రీనివాసరావు ఉద్యోగుల పట్ల ఒలంపిస్తున్న తీరు సరిగా లేదని వారితో బెదిరింపులకు దిగుతున్నారని ఆయన తీరు అలాగే ఉంటే మరొక్క సారి రాష్ట్ర రాష్ట్ర పథక అధికారి కార్యాలయాన్ని ముట్టడిస్తామని తెలిపారు. చలో విజయవాడ ముట్టడి కార్యక్రమంలో రాష్ట్రంలోని



సమగ్ర శిక్ష ఉద్యోగులు వేలాదిగా పాల్గొని ముట్టడిస్తే పోలీసుల చేత వేలాదిమంది ని నిర్బందించడం జరిగిందని అయినా కార్యక్రమం విజయవంతం చేశారన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మా న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున జిల్లా నలుమూలల నుండి ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రామన్న, రాష్ట్రోపాధ్యాయ సంఘం నాయకులు చంద్రశేఖర్ , నాగరాజు, ఓబులేసు, బాబ్ జాన్, హరిప్రసాద్ , భవాని, స్రవంతి, ఈశ్వరి, భాగ్యమ్మ ,ఆనంద్, రాజశేఖర్, కృష్ణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## చెకుముకి టాలెంట్ టెస్ట్‌లో విద్యార్థులు ప్రతిభ



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : స్థానిక రెయిన్బో ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు ఆదివారం హిందూపురంలో జరిగి న జిల్లా స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ లో మేఘనాథ్ రెడ్డి, లయశ్రీ, యశ్వంత్ నాయుడు, లు జిల్లాస్థాయిలో ప్రథమ స్థానాన్ని దక్కించుకున్నారు. వీరికి నిర్వాహకులు ప్రశంస పత్రాలు, బహు మతులు అందజేశారు. విద్యార్థులు చదువు తోపాటు, నేటి పోటీ ప్రపంచంలో, అన్ని రంగాలలో రాణించగ లిగితేనే వారి భవి ష్యత్తు కు బంగారు బాటలు వేస్తుందని, రెయిన్బో పాఠశాల ప్రిన్సిపాల్ జయ సింహా రెడ్డి జిల్లా స్థాయిలో మొదటి స్థానం సంపా దించిన విద్యార్థులను, సిబ్బంది ని అభినం దించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని, చదువు తోపాటు ఇతర అన్ని రంగాలలో పోటీ పడడానికి పాఠశాల, యాజమాన్యం నిరం తరము కొత్త కొత్త ఆలోచనలతో, వారికి తగిన సూచన సలహా లిస్తుందని ఆయన అన్నారు. విద్యార్థులను అభినందించారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక



కదిరి, మేజర్ న్యూస్ :పట్టణంలోని వేమన బాల్ర ఉన్నత పాఠశాల నందు 1973-74 సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యా ర్థులు 50 సంవత్సరాల తర్వాత ఆదివారం ఆత్మీ య కలయిక ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నాటి విద్యార్థి అత్తర్ మహబూబ్ బాషా ఈ కార్యక్రమం నిర్వహించగా, నాటి గురువులు, పూర్వ విద్యార్థులు అతిథులను ఆహ్వానించారు. 50 సంవత్సరాల కిందట మా వద్ద చదువుకున్న ఈ పూర్వ విద్యార్థులు నేడు ఇంత ప్రయోజకలుగా మారి మమ్మల్ని మర్చిపోకుండా ఇలాంటి ఆత్మీయ కలయిక కార్యక్రమం నిర్వహించడం హర్షిం చ దగ్గ విషయమని గురువులు కొనియా డారు. అనంతరం గురువులను వారి సతీమణులను పూలమాలలు దృశ్యాలతో సన్మా నించి మెమెంటోలను బహుకరించారు. కార్యక్రమంలో నాటి గురువులు సుబ్బ రాయుడు, శివారెడ్డి, రామచంద్రారెడ్డి, వెంకటేశులు, గంగిరెడ్డి, సీఎం రామచంద్రారెడ్డి లు ఉన్నారు. కార్యక్రమంలో ఏపీ పెన్షనర్స్ అసోసియే షన్ కార్యదర్శి ఆత్మ రెడ్డి, వాడు పూర్వ విద్యార్థులు ఎల్ రెడ్డి, రాజీవుల్లా, వేమ నారాయణ, భాస్కర్ రెడ్డి ,అజంతుల్లా ఖాన్, శివశంకర్ రెడ్డి, ఎస్ఎండి భాష, రామలిం గయ్య, ఎమ్మెస్ పార్థసారథి, సి. రమేష్, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# సూర్య కథనంతో వైసీపీలో ప్రకంపనలు

- కదిరిలో డాక్టర్ కడపల నివాసానికి క్యూ కట్టిన వైసీపీ నాయకులు
- హుటా హుటిన పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట కదిరికి రాక
- మాజీ ఎమ్మెల్యే కడపలతో ఏకాంత చర్చలు, ఆపై కడపలకు సన్మానం
- కడపలకు రఘువీరా ఫోన్.. హుటాహుటిన పయనం !

కదిరి, మేజర్‌న్యూస్ : గత దశాబ్దాలుగా ప్రత్యక్ష రాజకీయాలకు దూరంగా ఉన్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కడపల మోహన్‌రెడ్డి తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరి కదిరి లేదా పుట్టపర్తి నియోజవర్గాలలో పోటీ చేస్తారని 'సూర్య' దినపత్రికలో ఆదివారం ప్రచురించిన కథనం రెండు నియోజకవర్గాలలో వైసీపీలో ప్రకంపనలు రేకెత్తించింది. దీనితో ఆదివారం ఉదయం కదిరి పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే కడపల స్వగృహానికి నల్లమాడ, పుట్టపర్తి, బుక్కపట్నం, కొత్తచెరువు, ఓడీసీ, అమడగూరు, కదిరి, నల్లచెరువు, తనకల్లు, గాండ్లపెంట మండలాల నుండి వైసీపీ నాయకులు, కార్యకర్తలు తరలివచ్చారు. కడపల స్వగృహం ఒక్కసారిగా కోలాహలంగా మారింది. కడపల ప్రత్యక్ష రాజకీయాల్లోకి వస్తుండడంతో ఆయన వర్గంతో పాటు వైసీపీ నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కడపల మోహన్‌రెడ్డి 2024 ఎన్నికలలో పోటీ చేస్తున్నారని, వైసీపీని వీడడం ఖాయమని కడపల వర్గీయులు పేర్కొంటున్నారు. ఈ విషయం తెలుసుకొన్న పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి ఆదివారం ఉదయం హుటా హుటిన కదిరికి చేరుకొని, మాజీ ఎమ్మెల్యే కడపల మోహన్‌రెడ్డి కలిశారు. ఆపై కడపలతో ఎమ్మెల్యే దుద్దుకుంట ఏకాంత చర్చలు జరిపారు. అనంతరం కడపలకు మర్యాద పూర్వకంగా కలిసి, సన్మానించడం జరిగిందని ఎమ్మెల్యే పేర్కొన్నారని కడపల అనుచరులు 'మేజర్‌న్యూస్'కు తెలిపారు. కార్యకర్తలు, నాయకులతో కడపల చర్చిస్తుండగా.. కాంగ్రెస్ పార్టీ సీడబ్ల్యూసీ



సభ్యులు రఘువీరారెడ్డి ఫోన్ చేసి మాట్లాడినట్లు రాజకీయ వర్గాల విశ్వసనీయ సమాచారం. దీనితో హుటా హుటిన కడపల ఎక్కడికో బయలుదేరి వెళ్లినట్లు కదిరి పట్టణంలో చర్చ నడుస్తోంది. కడపల ఎన్నికలలో పోటీ చేస్తే కదిరి, పుట్టపర్తి నియోజకవర్గాల వైసీపీకి గట్టి ఎదురుదెబ్బని రాజకీయ విశ్లేషకులు చర్చించుకొంటున్నారు. ఏదీ ఏమైనా 'సూర్య'కథనంతో కడపల వర్గం చలనంతో పాటు ఒక్కసారిగా రెండు నియోజకవర్గాలలో రాజకీయ వేడిని రగిల్చింది.

# రాజ్యాధికారం దక్కించుకోవడమే కాపుల అంతిమ లక్ష్యం

**– కాపు సంక్షేమ సేన ఆధ్వర్యంలో ఘనంగా బలిజల ఆత్మీయ కలయిక**



**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రమైన అనంతపురం నగరం నందు గుత్తి రోడ్డు నందు గల చలమరెడ్డి కన్వెన్షన్ హాలులో బలిజల ఆత్మీయ కలయిక ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా రాష్ట్ర జనసేన నాయకులు ఆమంచి స్వాములు, తిరుమలరవు(బాబి) బూరగడ్డ శ్రీనాథ్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి సభను ప్రారంభించి సభను ఉద్దేశించి వారు మాట్లాడుతూ" ఈరోజు అనంత నగరం కాపుల సమూహంతో నిండిన ఈ ప్రాంగణం మహా ఆనందం కలిగిస్తోందని నలు దిక్కులు పిక్కటిల్లేలా కాపు గర్జన వినిపిస్తోంది. రాబోవు ఎన్నికల కురుక్షేత్రంలో కాపులంతా ఏకతాటిపై ఉండి చట్టసభల్లో కాపు గళం వినిపించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా రాయలసీమ ప్రాంతాలలో అనేక కాపులు ఆర్థికంగా సామాజికంగా వెనుకబడి ఉన్నారని వీరందరికీ రాజకీయ చైతన్యం కోసం రాజకీయాల్లో రాణించటానికి అనేక కార్యక్రమాలు సభలు కాపు సంక్షేమ సేన నిర్వహిస్తుందని. కాపుల ఐక్యత కోసం నిరంతరం కాపు సంక్షేమ సేన పనిచేస్తుందని తెలిపారు. కాపు సంక్షేమ సేన జనసేన పార్టీకు మరియు మిత్రపక్షమైన తెలుగుదేశం పార్టీకి సహకరించి పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి చేసుకునే దిశగా అడుగులు వేస్తామని తెలిపారు. పవన్ కళ్యాణ్ ని ముఖ్యమంత్రిగా చూడడమే కాపుల లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. వెన్నెల క్రిష్ణ రాయల్ గౌరవ సలహాదారులు, కాశెట్టి సంజీవరాయుడు అనంతపురం జిల్లా అధ్యక్షులు, గ్రంథి దివాకర్ ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్, పేరూరు శ్రీనివాసులు, తోట ప్రకాష్ ప్రధాన కార్యదర్శి, , జిల్లా కాపు సంక్షేమ సేన నాయకులు కమాటం వెంకటనారాయణ, అర్జా శ్రీనివాసరావు, జక్కిరెడ్డి ఆదినారాయణ, ఏ. రామకృష్ణ, హెూతూరు రాయుడు, రోళ్ల భాస్కర్, జక్కిరెడ్డి రామమోహన్, గంటా రామాంజనేయులు, సురేష్, రమేష్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

# ధర్మవరంలో కబ్జాలు ఫుల్... అభివృద్ధి నిల్

**–ప్రశాంత ధర్మవరాన్ని దౌర్జన్యాలకు కేంద్రంగా మార్చిన ఎమ్మెల్యే కేతిరెడ్డి**

**–2024లో అధికారంలోకి వస్తాం**

**–ధర్మవరం మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ స్పష్టీకరణ**

ధర్మవరం మేజర్ న్యూస్ : వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ధర్మవరం నియోజకవర్గంలో అభివృద్ధి అన్నది అడ్రస్ లేకుండా పోయిందని, భూములు, ఇల్లు, స్థలాల కబ్జాలు మాత్రం ఫుల్‌గా జరిగి పోయాయని ధర్మవరం మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ పేర్కొన్నారు. ఆదివారం ధర్మవరంలో ఆయన మీడియాతో మాట్లాడారు. వైసీపీ హయాంలో జరిగిన దౌర్జన్యాలు, రౌడీయిజం, స్థానిక ఎమ్మెల్యే అడ్డగోలు దోపిడి తదితర అంశాలను ఏ కరువు పెడుతూ ఎండగట్టారు. 2014-19 తెలుగుదేశం పాలనలో ధర్మవరం నియోజకవర్గాన్ని అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ గా మార్చడం జరిగిందన్నారు. నేటి వైసిపి పాలనలో అభివృద్ధి అన్న పదం కనుచూపు మేరలో కనిపించకపోగా ప్రజల ఆస్తులను దౌర్జన్యంగా కబ్జా చేయడానికి సమయం సరిపోయిందన్నారు.

ఐదేళ్ల టిడిపి పాలనలో ధర్మవరం నియోజకవర్గం లో 3400 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. కేతిరెడ్డి మాత్రం ప్రజల రక్తాన్ని పీల్చి నాలుగు వేల కోట్ల రూపాయలు అక్రమంగా సంపాదించాడని ఆరోపించారు. తాము అధికారంలోకి రాగానే సిట్ ఏర్పాటు చేసి కబ్జా చేసిన



భూములను అన్నింటిని స్వాధీనం చేసుకొని ప్రజల పరం చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ప్రజలు ఏమాత్రం భయపడాల్సిన అవసరం లేదని ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకువస్తే తాను అండగా నిలుస్తానని అన్నారు.

**ఆ నాలుగు సమస్యలు పరిష్కరించడమే తన లక్ష్యం...**

2024 ఎన్నికలలో గెలిచిన తర్వాత ధర్మవరాన్ని సస్యశ్యామలం చేసేందుకు హంద్రీనీవా ద్వారా సాగు, తాగు నీటిని తీసుకువస్తానన్నారు. అదే సందర్భంలో చేనేత కార్మికుల సంక్షేమం కోసం చేనేత క్లస్టర్ ను ఏర్పాటు చేసే పదివేల మంది కార్మికులకు ఉపాధి కల్పిస్తానన్నారు.. 2019లో ధర్మవరం నియోజక వర్గానికి ఒక మెడికల్ కాలేజీ చేస్తామని హామీ ఇచ్చానన్నారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని వెంటనే కళాశాల నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు. అంతేకాక నియోజకవర్గానికి సోలార్ ప్రాజెక్టును కూడా ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలోసుదర్శన్ రెడ్డి, రాజు, అరవింద రెడ్డి, చిలకం సూర్యనారాయణ రెడ్డి, పరమేష్, నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
నార్పల, కూడేరు, యల్లనూరు,
విడపనకల్లు, పుట్లూరు



# కమాండ్ కంట్రోల్ రూమ్ నిర్మాణానికి ఎంపీ, ఎస్పీ భూమిపూజ..

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : అనంతపురం నగరంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో కమాన్ కంట్రోల్ రూమ్ నిర్మాణానికి అనంతపురం ఎంపీ తలారి రంగయ్య, జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురా జన్ ఆదివారం ఉదయం భూమి పూజ నిర్వహించారు. ఎంపీ నిధులతో వీటిని నిర్మిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. పోలీసు శాఖకు కమాండ్ కంట్రోల్ రూమ్ ఎంతో తోడ్పడుతుందని తెలియజేశారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీలు ఆర్ విజయ భాస్కర్ రెడ్డి, జి రామకృష్ణ, ఎ అంబటి హనుమంతు డీఎస్పీలు ప్రసాద్ రెడ్డి, శివా రెడ్డి, ముని రాజా, సిఐలు రెడ్డప్ప, శివ రాముడు ఆర్ఐ రాముడు ఆర్ ఎస్ ఐ రమేష్ నాయక్, ప్రవీణ్ కుమార్, హౌసింగ్ డీ ఈ వి శ్రీనివాసరావు కాంట్రాక్టర్ సుబ్రమణ్యం , జిల్లా పోలీస్ కార్యాలయం అడక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్, సుధాకర్ రెడ్డి, తేజ్ పాల్ ,హరి పాల్గొనడం పాల్గొనడం జరిగింది.

# వాస్తవాలకు ప్రతిబింబం 'సూర్య' దినపత్రిక

**– సూర్య దినదినాభివృద్ధి చెందాలి**

**– 2024 సంవత్సర సూర్య డైరీ ఆవిష్కరణలో టిడిపి ఇన్‌చార్జ్ కందికుంట**

కదిరి, మేజర్‌న్యూస్ : సూర్య దినపత్రిక వాస్తవాలను ప్రజలకు తెలియజేస్తూ.. నిజాలను నిర్భయంగా ప్రచురిస్తూ ప్రజలలో ప్రతి రోజూ ప్రతిబింబిస్తోందని కదిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ కందికుంట వెంకటప్రసాద్ పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని టిడిపి ఇన్‌చార్జ్ స్వగృహంలో వారి చేతల మీదుగా 2024 సంవత్సర నూతన డైరీని ఆవిష్కరించారు. మొదటగా టిడిపి ఇన్‌చార్జ్ కందికుంట వెంకటప్రసాద్‌కు సూర్య పత్రిక ఆర్సీ ఇన్‌చార్జ్ ఫారుక్ బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఇన్‌చార్జ్ కందికుంట మాట్లాడుతూ వాస్తవాలను ప్రచురిస్తున్న సూర్య దినపత్రిక యాజమాన్యానికి, నిరంతరం పాత్రికేయులకు, కదిరి నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. ( నిజాలను ప్రచురిస్తున్న సూర్య పత్రికను అభినందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సూర్య దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. అలాగే సూర్య యాజమాన్యం, బ్రాంచ్ మేనేజర్ లక్ష్మినారాయణ, పాత్రికేయులకు మనస్ఫూర్తిగా శుభాకాంక్షలను తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో కదిరి ఆర్సీ ఇన్‌చార్జ్ కందికుంట వెంకటప్రసాద్‌తో పాటు పాత్రికేయులు, మాధవ్, రొద్దం విజయ్‌కుమారెడ్డి, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# పవన్ కళ్యాణ్ ఆదేశాలే శిరోధార్యం

**– జనసేన – టిడిపి పొత్తును మరింత బలపరుద్దాం**

**– బలిజల ఆత్మీయ సమావేశంలో జనసేన జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్**

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** జనసేన – టిడిపి పొత్తును బలపరిచి రానున్న ఎన్నికల్లో ప్రజా ప్రభుత్వాన్ని స్థాపించాలన్న జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాలే శిరోధార్యం. అందులో భాగంగా 2024 ఎన్నికల్లో బలిజలందరూ ఏకతాటిపై కొచ్చి అన్ని కులాల వారిని కలుపుకుని అనంతపురంలో జనసేన టిడిపి జెండా ఎగురవేద్దామని జనసేన జిల్లా అధ్యక్షులు, అనంతపురము అర్బన్ నియోజకవర్గం ఇంచార్జ్ టీసీ వరుణ్ కోరారు. ఆదివారం నగరంలోని చలమారెడ్డి ఫంక్షన్ హాల్ లో కాపు సంక్షేమ సేన ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బలిజల ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. బలిజల్లో ఐకమత్యం స్పష్టంగా కనిపిస్తోందని... బలిజ కుల పెద్దలు కూడా ఈసారి పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి కావాలన్నా సంకల్పంతో ఉన్నారన్నారు. ఈసారి తప్పకుండా బలిజలందరూ ఏకతాటి పైకి వచ్చి అన్ని వర్గాల వారిని మమేకం చేసుకుని అనంతపురంలో జనసేన జెండా ఎగరవేద్దామని కోరారు. పవన్ కళ్యాణ్ ని ముఖ్యమంత్రి చేసుకోవడమే లక్ష్యంగా పనిచేద్దామని వరుణ్ విజ్ఞప్తి చేశారు.



# ఏపీ రైతు సంఘం రాష్ట్ర మహాసభలకు తరలిన జిల్లా నాయకులు

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: ఈనెల 8 ,9, 10 తేదీలలో రాజమండ్రిలో జరిగే ఏపీ రైతు సంఘం 18వ రాష్ట్ర మహాసభల కు అనంతపురం జిల్లా నుండి రైతు సంఘం నాయకులు బస్సులో బయలుదేరి వెళ్లారు. తరలి వెళ్లిన వారిలో ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులుడి.చిన్నప్ప యాదవ్, రైతు సంఘం ఆర్గనైజ్ సెక్రెటరీ వన్నా రెడ్డి, జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షులు, బండి రామకృష్ణ గోపాల్, నరసింహులు, జిల్లారైతుసంఘము నాయకులు ఉన్నారు.

# 51 కుటుంబాల ఆందోళన, ఆవేదన

**-కనరండి పాలకులరా,**
**వినరండి అధికారులరా..**





**రాప్తాడు, మేజర్ న్యూస్ :** రాప్తాడు గ్రామ కంఠం లో ఉన్న సర్వే నంబర్ 763 విస్తీర్ణం మొత్తం 10 ఎకరాల 68 సెంట్లు ఇందులో ఒక లెటర్ 763-1 విస్తీర్ణం 2 ఎకరాల 50 సెంట్లు ఈ విస్తీర్ణం గ్రామం పోరంబోకు, రెడవ లెటర్ 763-2 విస్తీర్ణం 8 ఎకరాల 18 సెంట్లు ఈ విస్తీర్ణం గల భూమి 26/10/1977 తేదీన వెంకటరమణ స్వామి కి ఇనామ్ కింద వచ్చినది. ఇందులో 763-2ఎ లో ఉన్న 2 ఎకరాల 83 సెంట్లు స్వామి వారి పేరు మీద ఉంది, 763-2బి లో ఉన్న 5 ఎకరాల 35 సెంట్లు 1982 లో అప్పటి ప్రభుత్వం ఇళ్ల నిర్మాణం కోసం తీసుకున్నది. రాప్తాడు తాహాశీల్దార్ కార్యాలయం ఎదురుగా ఉన్న 51 గృహాలను దేవాదాయ శాఖ అధికారి రామాంజనేయులు వారి సిబ్బంది చేత ప్రతి ఇంటికి నంబర్ వేసి మీరు స్వామి వారి స్థలం లో అక్రమంగా నివసిస్తున్నారు. త్వరలో పై అధికారులు వచ్చి చర్యలు తీసుకుంటారని ఆ 51 కుటుంబాలకు తెలియజేశారు. మేము గత 30 సంవత్సరాలుగా నివాసం ఉంటున్నాము మాకు తహశీల్దార్ వారు డి-పట్టాలు ఇచ్చారు. అప్పటి ప్రభుత్వాలు మాకు గృహాలు మంజూరు చేసి నిర్మించారు. 18/12/2021 తేదీన కొందరికి జగనన్న సంపూర్ణ గృహ హక్కు పథకం కింద పట్టాలు కూడా మంజూరు చేశారు. ప్రతి సంవత్సరం గ్రామ పంచాయతీకి ఇంటి గుత్తలు కడుతున్నాము. కేంద్ర ప్రభుత్వ పథకం కింద సిమెంట్ రోడ్డులు వేశారు. కానీ కొంత కాలంగా దేవాదాయ శాఖ అధికారులు మమ్మల్ని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని వాపోతున్నారు. మేము ఉన్నది పోరంబోకు స్థలంలో ఉన్నాము, స్వామి వారి 2 ఎకరాల 83 సెంట్లు నూతనంగా నిర్మించిన సచివాలయం ప్రదేశం మరియు కొంత భూమి రోడ్డు విస్తీర్ణంలో పోయింది, కానీ దేవాదాయ శాఖ వారు మాత్రం మీరు మా భూమిలో ఉన్నారని త్వరలో మీ ఇళ్లు కుల్చేస్తామని, మునుపటి ప్రభుత్వంలో నోటీసులు ఇచ్చే అవకాశం ఉండేది కానీ ఇప్పుడు ఆ అవకాశం కూడా లేదు వెంటనే తొలగిస్తామని అధికారి అన్నారు. మాకు ఈ గృహాలు ఉన్నాయని ప్రస్తుత ప్రభుత్వం నూతనంగా ఇచ్చిన స్థలాలు కానీ గృహాలు కానీ ఏవి మంజూరు చేయలేదని మేము అందరం స్వామి వారి భక్తులం స్వామి కి ధూప, దీప, నైవేద్యాలు సమర్పించే వారం స్వామివారి స్మరణ చేస్తూ కూలీ నాలి పోయి రూపాయి రూపాయి పోగు చేసుకొని నిర్మించిన ఇళ్లను కుల్చేస్తామని తెల్పడంతో ఇంకేదేవుడిని కి పోయేది స్వామి అంటూ భయపడుతున్నామన్నారు. మా ఈ సమస్యను పాలకులు పార్టీలక తీతంగా తీసుకొని మాకు శాశ్వత పరిష్కారం చూపాలని 51 కుటుంబాలు ముక్త కంఠంతో కోరుతున్నారు.

# ఎస్మా చట్టాన్ని ప్రయోగించడం దుర్మార్గం



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి కార్మికుల సమ్మెను నిషేధిస్తూ ఎస్మా చట్టం జీవో నెంబర్ 2 తీసుకువచ్చి సమ్మె మీద ఉక్కు పాదాన్ని మోపడాన్ని వ్యతిరేకిస్తూ భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐ ఎఫ్ టి యు) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు సర్కిల్లో ప్రభుత్వం విడుదల చేసిన ఎస్మా జీవో కాపీలను దగ్ధం చేసి ప్రభుత్వం జీవోను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేయడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి బి, సురేష్ గుంతకల్ డివిజన్ కమిటీ కార్యదర్శి చిన్నా మాట్లాడుతూ రాష్ట్రంలో అంగన్వాడి కార్మికులు గత 27రోజుల నుండి తమ విధులను బహిష్కరించి తమ న్యాయమైన డిమాండ్ల కోసం నిరవధిక సమ్మెను కొనసాగించడం జరుగుతున్నది. ఈ సమ్మెను విచ్ఛిన్నం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం అనేక విధాలుగా ప్రయత్నాలు చేసి విఫలమైనది. వారి ప్రధాన డిమాండ్లు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం, మినిమం 26 వేల రూపాయలు, గ్రాట్యుటీ కావాలని కోరుతున్న వారి డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చకుండా అణిచివేత చర్యలను ప్రయోగించడం ప్రభుత్వానికి మంచిది కాదని తెలుపుతున్నాము. ఇప్పటికైనా వారి న్యాయమైన రెండు డిమాండ్లను అంగీకరించి సమ్మెను విరమింప చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు పట్టణ కార్యదర్శి రామాంజనేయులు, జిల్లా కమిటీ సభ్యులు దేవేంద్ర, సత్తార్, జిలాన్ కమిటీ సభ్యులు భాష, గోపి, ప్రతాప్, షేక్షావలి, ఆటో రామంజి, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనాలు డీ - ఇద్దరికి గాయాలు





**మడకశిర మేజర్ న్యూస్:** ఎదురెదురుగా వస్తూ యాదృచ్ఛికంగా రెండు ద్విచక్ర వాహనాలు డీ కొనడంతో ఇరువురు గాయాల పాలయ్యారు . ఇందుకు సంబంధించి వివరాలు ఈ విధంగా ఉన్నాయి .మండల పరిధిలోని గౌడనహల్లి గ్రామం వద్ద రోడ్డు మలుపులో రాత్రి 8.30 గంటల ప్రాంతం లో ఉన్నపలంగా యాదృచ్ఛి కంగా ద్విచక్ర వాహనాలు ఢీకొన్నాయి .ఈ ఘటనలో ద్విచక్ర వాహన నడుపుతున్న ఇరువురికి రక్త స్రావ గాయాలు కాగా ఇందులో ఒకరికి తలకు బలంగా దెబ్బలు తగిలాయి . క్షతగాత్రుల్లో ఒకరు హరే సముద్రం గ్రామానికి చెందిన బెల్లం స్వామిగా బాటసారులు, అటుగా వెళ్తున్న వాహన దారులు గుర్తించారు. ప్రమాదానికి సంబంధించి ద్విచక్ర వాహనం లో ప్రయాణిస్తున్న వారు ఏ గ్రామానికి చెందిన వారు ఎక్కడికి వెళ్ళుతున్నారు అన్న వివరాలు పోలీసుల దర్యాప్తులో తేలాల్సి వుంది.

## జూద కేంద్రంపై దాడి

**రొళ్ల, మేజర్ న్యూస్ :** రొళ్ల మండలం లోని కే గొల్ల హట్టి గ్రామం పరిసర ప్రాంతం లో ఆదివారం సాయంత్రం జూదరులు జూదామడుతున్న సమాచారం తెలుసుకుని ఎస్ ఐ మధు రామచంద్రుడు తన సిబ్బంది తో కలిసి దాడులు నిర్వహించారు. దాడుల్లో ఆరు మంది జూదరులు పట్టుబడ్డారు. వారినుండి రూ 5,500 ల నగదుతో పాటు ప్లే కార్డులు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం అరుగురి పై కేసు నమోదు చేశామన్నారు.

## నేడు హజరత్ షహ మీర్
## ఔలియా దర్గా ఉరుసు మహోత్స వాలు



**కదిరి, మేజర్ న్యూస్ :** తలుపుల మండల కేంద్రంలోని హజరత్ షహమీర్ ఔలియా దర్గాలో నేడు హజరత్ షహమీర్ ఔలియా 259వ, సయ్యద్ షా ఖాదర్ అలీ పాషా షహమీరీ 20 వ గంధం, ఉరుసు మహో త్సవాలు సోమవారం జరగనున్నాయి. సోమవారం మధ్యా హ్నం 3 గంటలకు కత్మ్ మే కురాన్ మజీద్, సా యంత్రం 4:50 గంట లకు అసర్ నమాజ్, ఆపై గ్రామ పురవీధు లకుండా గంధం ఊరేగింపు కార్యక్రమం, సాయం త్రం 6: 15 లకు దర్గా హజరత్ షహమీర్ ఔలియా చేరునని, అనంతరం దర్గాలో పాతెహ నిర్వహిం చనున్నట్లు తెలిపారు. రాత్రి 10.30 పుస్తకావి ష్కరణ కార్యక్రమం నిర్వహిస్తు న్నట్లు దర్గా పీఠాధిపతి హజ్రత్ సయ్యద్ షహమీర్ ఖాద్రి తెలిపారు. ఈ మహోత్సవంలో హిం దూ, ముస్లింలు పాల్గొని విజయ వంతం చేయాలని కోరారు.

# జీవో నెంబర్ 2ను వెంటనే రద్దు చేయాలి - సిపిఎం



**డి హిరేహాల్, మేజర్ న్యూస్ :** డి హిరేహాల్ మండల కార్యవర్గ సభ్యులు ఎం మల్లికార్జున మండల కమిటీ డి హీరేహాల్ మండలంలో అంగన్వాడీల సమ్మెపై రాష్ట్ర ప్రభుత్వం ఎస్మా ప్రయోగించడం రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాయడమేనని, కావున మండల కేంద్రంలో అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ జిఓ నెంబరు 2ను వ్యతిరేకిస్తూ జిఓ నెంబరు 2 ను మంటల్లో కాల్చడం జరిగింది. కావున ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశ, నిర్భందాలతో ఉద్యమాన్ని ఆపలేరు. అంగన్వాడీ కార్యకర్తలు సమ్మెకు అండగా ఉంటూ అంగన్వాడీల సమ్మెపై ఎస్మాను ప్రయోగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జి.వో.నెం-2 జారీ చేయడాన్ని సీపీఎం నాయకులు తీవ్రంగా ఖండించింది. తక్షణమే జివో ను ఉపసంహరించి, వారితో చర్చలు జరిపి సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీపీఎం మండల కార్యవర్గ సభ్యులు ఎం మల్లికార్జున డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత 27 రోజులుగా శాంతియుతంగా జరుగుతున్న అంగన్వాడీల సమ్మె పై ఎస్మా చట్ట పరిధిలోకి తీసుకువచ్చి సమ్మెను నిషేదించడం ఈ ప్రభుత్వ నిరంకుశ, నియంతృత్వ వైఖరికి నిదర్శనమన్నారు. ప్రజాస్వామ్య విలువలను ఏమాత్రం ఖాతరు చేయని రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల సమ్మెను క్రూరచట్టాల ద్వారా అణచివేయాలని చూడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అంగన్వాడీలకు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు అమలు చేయ లేకపోవడంతోనే సమ్మె చేయాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. తన వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందకు ఎమర్జెన్సీ కాలం నాటి నల్లచట్టం 'ఎస్మా'ను అంగన్వాడీలపై ప్రయోగించి సమ్మెను నిషేధించడంతో పాటు, సమ్మె కాలానికి జీతాల్లో కోత విధించడం అత్యంత దుర్మార్గం, న్యాయబద్ధమైన సమ్మెను నిరంకుశ చర్యల ద్వారా విచ్ఛిన్నం చేయాలనుకోవడం తీవ్ర అభ్యంతరకరం, రాష్ట్ర ప్రభుత్వం మోడీ కేంద్ర ప్రభుత్వ అడుగుజాడల్లో ఉద్యమాన్ని అణిచివేయాలని చూస్తున్నది. మాట తప్పను, మడమ తిప్పను నా అక్కచెల్లెలు అని మాట్లాడే ప్రభుత్వ నేతలు ఎస్మా ద్వారా ఆ అక్కచెల్లెల గొంతు నొక్కాలని చూస్తే పర్యావసానాలు కూడా తీవ్రంగానే వుంటాయన్నారు. ప్రభుత్వ నియంతృత్వ వైఖరి కొనసాగితే జరిగే పరిణామాలకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వ ఈ నిరంకుశ చర్యను ప్రజలు ఖండించవలసిందిగా విజ్ఞప్తి చేశాము. సమ్మె చేస్తున్న అంగన్వాడీలకు అండగా నిలబడవలసిందిగా ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు సోమలాపురం గంగాధర, అంగన్వాడీ టీచర్స్ మరియు హెల్పర్స్ నాయకులు, ఆరిఫాబేగం, రజిని, ఝాన్సీ, గంగమ్మ, గణేశ్వరి. మరియు వంద్రమ్మ తదితరులు పాల్గోన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో
# చేరిన యువకులు

**కదిరి టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని గాంధీ నగర్ కు చెందిన యువత ఆదివారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఎస్. షానవాజ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. పార్టీలోకి చేరిన యువకులకు జహీర్, షాకీర్, అల్లు, ము బారక్, కిరణ్, మన్సూర్, ఫైజాన్, ఇర్ఫాన్, బాబా,సాదిక్, బాబ్జాన్,మస్తాన్, షైక్ మస్తాన్, జుబైర్, షరీఫ్, కళ్యాణ్,ఓవైజ్ తదితరులు కాంగ్రెస్ పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. అనంతరం కేఎస్ షానవాజ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో మళ్లీ భారీగా పుంజుకుందని, రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మరింతగా బలపడి అధికారమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. పార్టీలో చేరిన యువకులు కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు ప్రజలకు వివరించి మళ్లీ కాంగ్రెస్ పార్టీని బలోపేతం గెలుపు దిశగా పయ నించేలా కృషి చేయా లని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు అశ్రఫ్, ఎన్ ఎస్ యు ఐ జిల్లా కార్యదర్శి, సమన్వయకర్త యర్ర గుడి పవన్ కుమార్, యూత్ ప్రెసిడెంట్ అక్బర్, ఇర్ఫాన్, ఇతర నాయకులు పాల్గొన్నారు.



## అంగన్వాడీలపై ఎస్మా సరికాదు..

**– బీసీవై పార్టీ యువ నాయకులు శివకుమార్ యాదవ్**



పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ : తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గతి 26 రోజులుగా సమ్మె చేస్తున్న అంగన్వాడీలపై ప్రభుత్వం ఎస్మా ప్రయోగించటం సరికాదని బీసీవై పార్టీ యువ నాయకులు శివకుమార్ యాదవ్ ఆదివారం పుట్టపర్తి పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అంగన్వాడీల డిమాండ్లు ఏవైతే న్యాయపరంగా ఉన్నాయో వాటిని పరిష్కరించాలన్నారు. సమాన పనికి సమాన వేతనం, గౌరవ న్యాయస్థానం తీర్పు అమలు, ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ నెరవేర్చటం తదితర న్యాయపరమైన డిమాండ్ల కోసం సమ్మె చేసిన అంగన్వాడీలపై ఎస్మా ప్రయోగించడం పిచ్చుకపై బ్రహ్మాస్త్రం వేయడమేనని అన్నారు. ఇది ప్రభుత్వం చేతకానితనానికి నిదర్శనం అన్నారు. అంగన్వాడీలతో చర్చలు జరిపి వారికి న్యాయం చేయాలన్నారు. ప్రస్తుతం పెరిగిన నిత్యవసరాల ధరలకు, వారికి ఇస్తున్న జీతానికి పొంతన లేదన్నారు. ఆకలి మంటలతో ఊడిగం చేస్తున్న అంగన్వాడీలకు న్యాయం చేయాలని కోరారు. చర్చలతో సమస్య పరిష్కరించాలి తప్ప ఇలా పిచ్చుకపై ఎస్మా బ్రహ్మాస్త్రం వేయటం సరికాదన్నారు. దీనిపై ప్రజాప్రతినిధులు, మేధావులు, పాలకులు, అధికారులు పునరాలోచించాలన్నారు.

## మున్సిపల్ కార్మికులు రోడ్డుపై వంటా వార్పు



కదిరి టౌన్, మేజర్ న్యూస్ : తమ సమస్యలు పరి ష్కరించాలని ముని సిపల్ కార్మికులు రాష్ట్రవ్యాప్తంగా సమ్మె చేస్తుండగా కదిరి మున్సిపల్ కార్మికులు, కాంట్రాక్టు ఉద్యోగులు సమ్మెను కొనసాగి స్తున్నారు. అందులో భాగంగా ఆదివారం మున్సిపల్ కార్యాల యం ఎదుట ఏఐటి యుసి నాయకులు, కార్మికులు కలిసి రోడ్డుపై వంటావార్పు కార్య క్రమం నిర్వహిం చి, భోజనాలు చేసి నిరసన వ్యక్తం చేశారు. సిపిఐ డివిజన్ కార్య దర్శి ఇసాక్ మాట్లా డుతూ ప్రజా ఆరోగ్యం దృష్ట్యా ఎక్కడ ఎక్కడ చెత్త పేరుతోందని, మునిసిపల్ కార్మికుల న్యాయమైన డిమాం డ్లను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరిం చాలని డిమాండ్ చేశారు. కార్మికులు చేపట్టిన సమ్మెను చర్చల ద్వా రా వారి డిమాండ్ల పరిష్కారానికి చొరవ చూపి విరమింప జేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎ స్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్య క్షులు రాజేంద్ర, మున్సిపల్ వర్కర్ యూనియన్ నాయకులు నాగరాజు, సూరి, శ్రీనివాసులు, రాజా, గంగాద్రి, కృష్ణ ప్రసాద్, శివమ్మ, మహే శ్వరి తదితరులు పాల్గొన్నారు.

## పుట్టపర్తి అసెంబ్లీ సీటు.. బలిజలకు కేటాయించాలి

**–టిడిపి సీనియర్ నేత పెద్దరాసు సుబ్రహ్మణ్యం.**



శ్రీకాకుళం జిల్లా కోట బొమ్మాళి తేదేపా కార్యాలయంలో తేదేపా రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చన్న నాయుడు ని ఆదివారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందజేసిన తేదేపా సీనియర్ నాయకుడు ఆదర్శ విద్యా సంస్థల అధినేత పెద్దరాసు సుబ్రమణ్యం ఈ సందర్భంగా పెద్దరాసు సుబ్రమణ్యం మాట్లాడుతూ పుట్టపర్తి నియోజకవర్గంలో 24 డిసెంబర్2023 లో కాపు ఐక్య సదస్సు నిర్వహించము అందులో రాష్ట్ర వ్యాప్త కాపు సంఘాల జేఏసీ నాయకులు పాల్గొని పెద్దరాసు సుబ్రమణ్యం కి ఎంఎల్ఏ టిక్కెట్ కేటాయిస్తే మా సర్వశక్తులతో పోరాడి గేలిపిస్తమని, సత్య సాయి జిల్లా లో అత్యధిక ఓట్లు ఉన్న సామాజిక వర్గం మరియు ఎంతో మందికి విద్యా దానం చేసిన మహోన్నతమైన వ్యక్తికి టిక్కెట్ కేటాయిస్తే మేము అహర్నిశలు శ్రమించి గెలిపించుకుంటమని రాష్ట్ర వ్యాప్త కాపు జేఏసి సంఘాల నాయకులు తెలిపారని అచ్చం నాయుడు కి పెద్దరాసు సుబ్రమణ్యం తెలిపారు. 2024 లో పుట్టపర్తి నియోజకవర్గంలో కాపు (బలిజ) సామాజిక వర్గనికి చెందిన నాకు టికెట్ కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుంటూరు కి చెందిన లక్ష్మి నారాయణ చౌదరి, విశాఖపట్నం కి చెందిన అడ్వకేట్ కిరణ్, బండ మీద ఈశ్వరప్ప రాయల్ తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి అనంత జిల్లాలో జనసేనకు రెండు సీట్లు కేటాయించాలి

**– కాపు సంక్షేమ శాఖ రాష్ట్ర ఉపాధ్యక్షులు, జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి పత్తి చంద్రశేఖర్**



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: ఉమ్మడి అనంతపురం జిల్లాలో జనసేన పార్టీ బలంగా ఉన్న రెండు స్థానాలను జనసేన పార్టీకి పొత్తు ధర్మంలో భాగంగా కేటాయించాలని.. జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు పొత్తు ధర్మాన్ని పాటిద్దాం.. జనసేన టిడిపి ఆధ్వర్యంలో ప్రజా ప్రభుత్వాన్ని స్థాపిద్దాం అని కాపు సంక్షేమ శాఖ రాష్ట్ర ఉపాధ్యక్షులు, జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి పత్తి చంద్రశేఖర్ అన్నారు. ఆదివారం గుత్తి రోడ్డు చలమారెడ్డి ఫంక్షన్ హాల్ లో కాపు సంక్షేమ సేన ఆధ్వర్యంలో నిర్వహించిన బలిజల ఆత్మీయ సమావేశంలో పత్తి చంద్రశేఖర్ మాట్లాడారు. జనసేన పార్టీ బలంగా ఉన్న స్థానాల్లో జనసేన పార్టీకే పోటీ చేసే అవకాశం కల్పించాలని కోరారు. బలిజలందరూ ఐక్యమత్యంతో ఉన్నారని.. బలిజల్లో ఎవరు చీలికలు తీసుకురాలేరన్నారు. జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్, కాపు సంక్షేమ సేన వ్యవస్థాపక అధ్యక్షులు హరి రామ జోగయ్య బాటలో పైనుంచి అన్ని వర్గాల వారిని కలుపుకొని బలిజలు పెద్దన్న పాత్రను పోషించాలని ఈ సందర్భంగా పత్తి చంద్రశేఖర్ కోరారు.

# సూపర్ సిక్స్ హామీలతో మహిళాభివృద్ధి

- **చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి**
- **కదిరిలో కందికుంటను గెలిపించుకొందాం**
- **బాబు షూరిటి..భవిష్యత్తుగ్యారెంటీ కరపత్రాలతో ప్రచారం**
- **20వార్డు మాజీ కౌన్సిలర్ సోలంకి హనుమంతు**



**కదిరి, మేజర్‌న్యూస్ :** తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు ప్రకటించిన మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ హామీలతో మహిళా అభివృద్ధి, రైతాంగం, నిరుద్యోగులు,యువతకు కోసం ప్రకటించడం జరిగిందని పట్టణంలోని 20 వార్డు మాజీ కౌన్సిలర్, రాష్ట్ర తెలుగు యువత నాయకులు సోలంకి హనుమంతురావు పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందికుంట వెంకటప్రసాద్ ఆదేశాల మేరకు 20 వార్డు పరిధిలో మాజీ కౌన్సిలర్ హనుమంతు రావు బాబు ష్యూరిటీ.. భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించా రు. కార్యక్రమంలో భాగంగా వార్డులోని ప్రతి ఇంటికి వెళ్లి సూపర్ సిక్స్ హామీలను మహిళలకు, యువతకు వివరించారు. తెదేపా ప్రభు త్వం వచ్చాక 18 నుంచి 60 ఏళ్ల లోపు మహిళలకు నెలకు రూ. 1500లు, అమ్మకు వందనం పేరుతో ఇంటిలో ఎంత మంది చదువు కొంటున్న పిల్లలకు ఒక్కొక్కరికి రూ. 15వేలు చొప్పున ఖాతాలలో జమ, అలాగే ఏడాదికి మూడు సిలెండర్లు ఉచితం, మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం, నిరుద్యోగ యువకులకు రూ. 3వేలు భృతి, అలాగే రైతులకు పెట్టు బడిసాయం కింద ఏడాదికి రూ. 20వేలు హామీలను వివరించారు. రానున్న ఎన్నికలలో ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడును, కదిరి ఎమ్మెల్యేగా కందికుంట వెంకటప్రసాద్‌ను గెలిపించాలని మహిళలను కోరారు. అలాగే టీడీపీ ఇన్‌చార్జ్ కందికుంట వెంకటప్రసాద్ వారి తల్లి పేరిట కందికుంట నారాయణమ్మ ట్రస్ట్‌ను ఏర్పాటు చేసి ఎంతో మంది పేద విద్యార్థులకు చదివించారని తెలిపారు. పేదల పెళ్లిళ్లకు ఆర్థిక సాయం, నియోజక వర్గంలోని పేదలకు ఏ సమస్య వచ్చినా తాను అండగా ఉన్నాను.. అనే ఆదుకొనే మనసత్వం ఉన్న నాయకుడని, కందికుంట వెంకట ప్రసాద్‌ను ఎమ్మెల్యేగా గెలిపించుకొందామని తెలిపారు. సామాన్య మధ్య తరగతి కుటుంబంలో పుట్టిన తనకు 20 వార్డు కౌన్సిలర్‌గా ఎంపిక చేసి, గెలిపించి తనను ప్రజలకు సేవ చేసే భాగ్యం కల్పించా రని తెలిపారు. టిడిపి ఇన్‌చార్జ్ కందికుంట వెంకటప్రసాద్ ఎమ్మెల్యే గా గెలిపించుకొని, మన వార్డును అభివృద్ధి చేసుకొందామని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు పాల్గొన్నారు.

## 2024 ఎన్నికలలో జొన్నలగడ్డ పద్మావతి పోటీ : బొమ్మన శ్రీరామ్ రెడ్డి



శింగనమల మేజర్ న్యూస్ : శింగనమల నియోజక వర్గం ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి దాదాపు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ స్థాపించినప్పటి నుంచి పార్టీ కోసం శ్రమించారు. ఈ రోజు నియోజక వర్గం అంత కూడా ప్రతి ఒక్క పంచాయతీ లో ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి మళ్ళీ 2024 ఎన్నికలలో గెలిచి మళ్ళీ అసెంబ్లీ లో అడుగు పెట్టాలని నియోజకవర్గ కార్యకర్తలు నాయకులు ప్రజలు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సింగిల్ విండో అధ్యక్షులు బొమ్మన శ్రీ రామ్ రెడ్డి పిలుపునిచ్చారు.ప్రతి ఒక్క ఊరిలో ఈ రోజు సోషల్ మీడియ వేదికగా ప్రతి ఒక్కరూ స్పందించాలని అందరికీ మనవి.దాదాపు 1967 న శింగనమల నియోజక వర్గం ఏర్పడింది.ఇంతవరకు ఎవరూ కూడా శింగనమల శ్రీ రంగ రయుల చెరువు ఎవరు కూడా లోకలైజేషన్ చేయలేదు. కావున 2019 లో ఎమ్మెల్యే గా జొన్నలగడ్డ పద్మావతి గెలిచిన తరువాత ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మాట్లాడి మన చెరువు లోకలైజేషన్ చేయడం జరిగింది.అలాగే నియోజక వర్గం లో ఉండే దాదాపు 45 చెరువు లకు కూడా రైతులకు సాగునీరు తెచ్చారు ఆ ఘనత కూడా మన ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతిదే అలాగే శింగనమల నుంచి గుంతల మయంగా ఉన్న సింగనమల నుంచి గార్లదిన్నె వరకు తారు రోడ్డు వేయించిన ఘనత మన ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి కే దక్కింది ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి సింగనమల నియోజకవర్గం వర్గానికి వచ్చిన తరువాత కూడా గడప గడపకు మన ప్రభుత్వం కార్య క్రమం లో కూడా ఇచ్చిన హామీలు సీసీ రోడ్లు నిర్మాణం పూర్తి చేయడం జరిగింది.నియోజక వర్గం లో ప్రజలందరికీ కూడా సంక్షేమ పథకాలు అందించడంలో కూడా మన ఎమ్మెల్యే ముందుండి చేశారు.కావున ప్రజల్లో మమేకమై ప్రజలతో ఆమె చొరవగా ఉండడం ఖచ్చితంగా 2024 లో ఎమ్మెల్యే గా గెలవడానికి చాలా అవకాశాలే ఉన్నాయి. కావున నియోజకవర్గం లో కొంతమంది లోకల్ రాజకీయ ప్రచార నాయకులు ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతికి టికెట్ రాదు అని చేస్తున్న ప్రచారాలన్నీ అబద్దమని వైసీపీ నాయకులు కార్యకర్తలు ప్రజలు ఎవరు ఆందోళన చెందద్దని రాబోయే 2024 ఎన్నికల్లో జొన్నల గడ్డ పద్మావతి ని ఎమ్మెల్యేగా గెలిపిస్తామని సింగల్ విండో అధ్యక్షులు పేర్కొన్నారు.

## ఎస్మాతో ఉద్యమాన్ని నీరు గార్చలేరు..



**నల్లమాడ, మేజర్ న్యూస్ :** అంగన్వాడీల సమ స్యలు పరిష్కారం కోసం గత 27 రోజు లుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించు కోకుండా ఏకపక్షంగా ఎమర్జెన్సీ ని విధించి ఎస్మా ప్రయోగించి, జీవో 2 రెండు ఏర్పాటు చేసి అంగన్వాడీలు భయభ్రాంతులకు గురి చేయడం జరిగింద న్నారు. ఎస్మా.. గిస్మా జాంతన హే అని.. ఆధరం బెదరం, తగ్గేదే లేదని ఆదివారం స్థాని క ఎంపీడీవో కార్యా లయం ముందు జీవో ప్రతులను సంక్రాంతి భోగిమంటల్లో ముందుగానే అగ్గి మంటలు వేసి దహనం చేసి ప్రభుత్వానికి వ్యతిరే కంగా నినాదాలు చేశారు. ఈ సంద ర్భంగా వారు మాట్లా డుతూ రాష్ట్ర ప్రభు త్వం తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించకుండా ఎస్మా ప్రయోగించి అంగన్వాడి కార్య కర్తలు హెల్పర్లు భయ బ్రాంతులకు గురి చేసే విధంగా ప్రభుత్వం వ్యవహరించడం సరి కాదన్నారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేత నం చెల్లించాలని డిమాండ్ తోనే తాము నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తు న్నట్లు పేర్కొన్నారు. ఎస్మా ప్రయోగించిన మూకు మ్మడిగా అందరినీ తొలగించిన భయపడే ప్రసక్తి లేదని, చట్టం న్యా యం ప్రకారం కోర్టుల ద్వారా తమ హక్కులను సాధించు కుంటామని పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ లీడర్ రంగమ్మ సెక్టార్ లీడర్స్ మేరీ, సుజాత, పద్మావతి, లక్ష్మీదేవి, కమలమ్మ, అరుణమ్మ, స్వర్ణమ్మ, గంగాదేవి, రమణమ్మ, కమలబాయి, ఆయా గ్రామాల హెల్పర్లు పాల్గొన్నారు.

## అంగన్వాడీల నిరసన కార్యక్రమం



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : ఓడిసి ఐ సి డి ఎస్ ప్రాజెక్ట్ నందులో అంగన్వాడి కార్య కర్తలు 27వ రోజు సమ్మెలో భాగంగా ఆదివారం ఒడిసి, అమడగూరు మండలాలు అంగ న్వాడీ కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. ఎస్మా, జీవో నెంబర్ 2 రద్దు చేయాలంటూ. అంగన్వాడి కార్యక ర్తలు జీవో కాపీలను దహనం చేశారు.ఈ సందర్భంగా సిఐటి యు మండల కార్య దర్శి శ్రీ రాములు, అధ్యక్షులు కుల్లా యప్ప మాట్లాడుతూ అంగన్వాడీ కార్య కర్తలకు ఉద్యోగ భద్రత కల్పించాలి, ఆయా లకు ప్రమోషన్ సౌకర్యం కల్పించా లి, ఖాళీగా ఉన్న పోస్టు లను భర్తీ చేయాలనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ యూనియన్ లీడర్లు కిష్టమ్మ, పద్మ, మనిమాల, ఆదిలక్ష్మి, కార్యకర్తలు తదిత రులు పాల్గొన్నారు.

# 2024 ఎన్నికల్లో బలిజలు పెద్దన్న పాత్ర పోషించాలి

## –జనసేన రాష్ట్ర కార్యనిర్వాహణ ప్రధాన కార్యదర్శి భవాని రవికుమార్

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్:



2024 సార్వత్రిక ఎన్నికల్లో జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు బలిజలు పెద్దన్న పాత్రను పోషించాలని... అన్ని కులాలను కలుపుకొని జనసేన టిడిపిని అధికారంలోకి తీసుకొద్దామని జనసేన రాష్ట్ర కార్యనిర్వాహన ప్రధాన కార్యదర్శి భవాని రవికుమార్ అన్నారు. ఆదివారం స్థానిక చలమారెడ్డి కన్వెన్షన్ హాల్లో కాపు సంక్షేమ సేన ఆధ్వర్యంలో బలిజల ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భవాని రవికుమార్ మాట్లాడుతూ... బలిజల అభివృద్ధికి, సంక్షేమానికి, రాజ్యాధికారంలో భాగస్వామ్యానికి కాపు సంక్షేమ సేన చేస్తున్న కృషి ఎనలేనిదని పేర్కొన్నారు. బలిజ కుల పెద్దల ఆశీస్సులు ఎల్లప్పుడూ జనసేన పార్టీకి ఉండాలని... అందులో భాగంగా జనసేన, టిడిపి ఆధ్వర్యంలో ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే దిశగా పయనించాలన్నారు. బలిజల్లో ఐక్యత లేదన్న అపవాదను చెరిపి వేసే విధంగా బలిజలందరూ ఒక్కతాటిపై నిలబడి జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ అడుగుజాడల్లో నడవాలని కోరారు.

# చీటింగ్ కేసులో మడకశిర ఎంఈఓ అరెస్ట్

మడకశిర మేజర్ న్యూస్ : చీటింగ్ కేసుకు సంబం ధించిన విషయం లో మడకశిర ఎంఈఓ శ్రీనివాస్ భాస్కర్ ను అన్నమయ్య జిల్లా తంబళ్లపల్లి పోలీసులు శనివారం మడకశిరలో అరెస్టు చేశారు. తంబాలపల్లి ఎస్సై లోకేష్ రెడ్డి కథనంమేరకు 2021 సంవత్సరంలో 1 ముద్దాయి లక్ష్మీదేవి తో కలసి 2 ముద్దాయి 3 నిందితుడిగా ఉన్న సత్య సాయి జిల్లా మడకశిర ఎంఈఓ మేనాటి శ్రీనివాసులు భాస్కర్ సచివాలయంలో ఉద్యోగాలు ఇప్పిస్తామని ఫేక్ అపాయింట్మెంట్ లెటర్ నిరుద్యోగులకు ఇచ్చి మోసం చేశారన్నారు. ఆ లెటర్ తో తంబళ్లపల్లి ఎంపీడీవోను ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోవడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చిందన్నారు. తంబాలపల్లి ఎంపీడీవో ఫిర్యాదుతో 2021 వ సంవత్సరంలో ముగ్గురిపై కేసు నమోదు కేసు క్రైమ్ నెంబర్ 273/2021 %ఖ/ంవఔ 467,468, 471 ఖఅస 420 ×ూజ% మడకశిరకు చెందిన మండల విద్యాశాఖ అధికారి మేనాటి శ్రీనివాసులు భాస్కర్ (49)పై పైన పేర్కొన్న సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు అనంతరం అరెస్టుచేసి, మడకశిర కోర్టులో హాజరపరిచగా జడ్జి 14రోజులు రిమాండ్ రిపోర్టు ఇచ్చారని ఎస్ఐ తెలిపారు. కాగా 1 , 2 ముద్దాయిల ను ఇదివరకే అరెస్టు చేసి కోర్టుకు హాజరు పరచడం జరిగింద న్నారు.

# ఎస్మా కాపీలు దగ్ధం చేసిన అంగన్వాడీలు

అగళి మేజర్ న్యూస్ : అంగన్వాడి సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ఎన్నికలలో ఇచ్చిన హామీ నెరవేర్చలేక అంగన్వాడీ ల పైనే ఎస్మా ప్రయోగించడం సరికాదని అంగ న్వాడీ కార్యకర్తలు ప్రభుత్వ నిర్ణయా న్ని తప్పు పట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీలు గత 27 రోజులుగా న్యాయమైన డిమాండ్లు పరిష్కరిం చాలని సమ్మె చేస్తుంటే ప్రభుత్వానికి ఏ మాత్రం చలనం లేదన్నారు. ప్రతిపక్షం లో ఉన్నప్పుడు పాద యాత్ర లో చేసిన సమయం లో అక్క చెల్లమ్మ లకు తోడుగా ఉంటానని అధికారం లో కి వస్తానే తెలంగాణాకంటే 1000 రూపాయలు అధికంగా జీతాలు పెంచి అమలు చేస్తామని హామీ ఇచ్చారన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం 26 వేల రూపాయలు కనీసవేతనం ఇవ్వాలని, గ్రాట్యూటి అమలు చేయాలనీ అంగన్వాడీలకు ఈయస్ ఐ, ఫి యఫ్, అమలు చేసి పెన్షన్ స్కీమ్ కల్పించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. అంగన్వాడీల సమస్యలు పరిష్కారం చూపకుండా ఏస్మా చట్టాన్ని ప్రయోగించి భయపెట్టే ధోరణి విరమించు కోవాలన్నారు. ప్రభుత్వం ఎస్మా ప్రయోగాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని లేకుంటే ప్రభుత్వం మూల్యం చెల్లించుకోక తప్పదని అంగన్వాడీ కార్యకర్తలు హెచ్చరించారు.



# వికసిత సంకల్ప్ ప్రత్యక్ష ప్రసారాన్ని విజయవంతం చేయాలి

ముదిగుబ్బ, మేజర్ న్యూస్: భారతదేశ పురోభి వృద్ధి, ప్రజల అంది స్తున్న సంక్షేమ పథకా లు అభివృద్ధి, దేశ సమగ్ర అభివృద్ధికి చేపట్టిన చర్యల గురిం చి, పురోభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం, రానున్న రోజులలో చేపట్టే కార్యక్రమాల గురించి ప్రధాని నరేంద్ర మోడీ ఎనిమిదో తేదీన వికసిత భారత సంక ల్ప కార్యక్రమం ద్వారా ప్రజలతో నిర్వహించే ప్రత్యక్ష ప్రసారానికి ప్రతి ఒక్కరూ హాజరై విజ యవంతం చేయాలని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర రీసెర్చ్ కో కన్వీ నర్ సోమల ప్రకాష్ కోరారు. నిర్దేశిత స్థలా లలో వికసిత భారత సంకల్పయాత్ర ద్వారా ప్రత్యక్ష ప్రసారాన్ని ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు.

## మున్సిపల్ కార్మికుల సమ్మెకు

# టిడిపి నియోజకవర్గ పరిశీలకుడు పార్థసారథి రెడ్డి మద్దతు

మడకశిర మేజర్ న్యూస్ : నగర పంచాయతీ కార్మికులు గత వారం రోజులుగా మున్సిపల్ కార్యాలయం ముందు చేస్తున్న సమ్మెకు మద్దతుగా టిడిపి నియోజకవర్గ పరిశీలకుడు పార్థసారథి రెడ్డి ఆదివారం మద్దతు తెలిపారు. నగర పంచాయతీ కార్మికులను రాష్ట్ర ప్రభుత్వం వారి సమస్యలను పరిష్కరించకుండా వంచిస్తున్నదని ఇది దుర్మార్గపు ఆలోచన అని పేర్కొన్నారు ప్రభుత్వం దిగివచ్చే వరకు మీరు సమ్మె బాట పట్టాలని మీకు మద్దతుగా మేము ఉంటాము అంటూ కార్మికులకు మద్దతు తెలిపారు. వేతనం 18: 500 రూపాయలు ఇవ్వాలని, హెల్త్ కార్డులు, ఉద్యోగ విరమణ ప్రయోజనాలు, పెన్షన్ ఇవ్వాలని తదితర డిమాండ్లతో చేస్తున్న సమ్మెకు సంపూర్ణ మద్దతు తెలియజేశారు.



# గిరిజన శంఖారావం విజయవంతం : జడ్పీటిసి



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షే త్రంలో ఆదివారం భారీ ఎత్తున నిర్వహించిన గిరిజన శంఖారావం కార్యక్రమం విజయ వంత మైనట్లు రానున్న రోజులలో గిరిజన సమగ్ర అభివృద్ధికి చేపట్టాల్సిన కార్యక్రమాలపై చర్చించినట్లు ముదిగుబ్బ జడ్పిటిసి తిరుమల సేవే నాయక్ తెలిపారు. సమాజంలో విద్య, ఆర్థిక, రాజకీయ రంగాలలో వెనకబడ్డ గిరిజనుల సమగ్ర అభివృద్ధికి చేపట్టా ల్సిన చర్యల గురించి, భవిష్యత్తులో అన్ని రంగాలలో తగు ప్రాధా న్యత పొందడానికి తీసుకోవాల్సిన చర్యల గురించి చర్చించడం జరిగిందన్నారు. రాజకీయ రంగం లోనూ, ప్రభుత్వ ఉద్యో గాలలో గత జనాభా మేరకు రిజర్వేషన్ సౌకర్యం కల్పించారని, ప్రస్తుతం పెరిగిన జనా భా నిష్పత్తి మేరకు ఉద్యోగ, శాసనసభ, పార్లమెంటు స్థానాలలో రిజర్వేషన్లు పెంచాలని తీర్మానించడం జరిగిం దన్నారు. గతంలో ఉన్న జనాభా మేరకు ఏడు శాతం రిజర్వేషన్ కల్పించడం జరిగిందని ప్రస్తుత జనాభా మేర కు రిజర్వేషన్ సౌక ర్యాన్ని 17 శాతం వరకు పెంచాలని తీర్మానించడం జరిగిం దన్నారు. గత శాసన సభ ఎన్నికలలో గిరిజ నులకు ప్రాధాన్యత కల్పించిన వైకాపా కి మద్దతుగా నిలవడం జరిగిందని ప్రస్తుతం రానున్న ఎన్నికలలో వైకాపాకు మద్దతుగా నిలవాలని తీర్మా నించినట్లు తెలిపారు. గిరిజనులు గిరిజన తండాల సమగ్ర అభివృద్ధికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధిక ప్రాధాన్యత కల్పిస్తూ ప్రత్యేక నిధులు, ప్రత్యేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టా లని తీర్మానించడం జరిగిందన్నారు. గిరిజనులు ఎదుర్కొం టున్న సమస్యలు పరిష్కారం, గిరిజనుల సమగ్రాభి వృద్ధికి చేపట్టాల్సిన చర్యల గురించి చర్చించడం జరిగిందన్నారు. జీవీఎస్, జిపిఎస్ ఆధ్వర్యంలో నిర్వ హించిన ఈ కార్యక్ర మానికి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్లో నుండి పెద్ద ఎత్తున గిరిజన ప్రజాప్రతినిధులు నాయకులు హాజర య్యారన్నారు.

# అంగన్వాడీలపై ఎస్మా ప్రయోగం వైసిపి నియంత పాలనకు నిదర్శనం

## – జనసేన పార్టీ రాయలసీమ రీజినల్ ఉమెన్ కో–ఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకుండా వైసీపీ ప్రభుత్వం ఎస్మా చట్టాన్ని ప్రారంభించడం నియంత పాలనకు నిదర్శనమని జనసేన పార్టీ రాయలసీమ రీజనల్ ఉమెన్ కోఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత పేర్కొ న్నారు. ఆదివారం అనంతపురం నగరంలోని కలెక్టర్ కార్యాలయం ఎదురుగా అంగన్వాడీలు చేస్తున్న నిరవధిక సమ్మె27వ రోజు కొన సాగింది. ఈ సమ్మెకు పెండ్యాల శ్రీలత సంఘీభావం తెలిపి అంగాన్వాడీ వర్కర్లతో కలిసి ఎస్మా చట్టప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ న్యాయబద్ధమైన డిమాండ్ల అమలు కోసం అంగన్వాడీలు చేస్తున్న నిరవధిక సమ్మెను అణచివేయాలనే ఉద్దేశంతో జగన్ రెడ్డి ప్రభుత్వంఎస్మా చట్టాన్ని ఉపయోగించడం హేయమైన చర్య అన్నారు. ఈ నిర్ణయం నియంత పాలనకు ప్రతీకగా ఉందని ప్రభుత్వం ఇటువంటి నల్లచట్టాలను ఎన్ని అంగన్వాడిలపై ప్రయోగించిన మీరు భయబడాల్సిన పనిలేదని ఇక రెండు నెలలు ఆగితే ఈ వైకాపా ప్రభుత్వాన్ని జగన్ రెడ్డిని శాశ్వతంగా ఇంటి దగ్గరే కుర్చొబెడదామని మీ న్యాయ బద్ధమైన సమానపనికి సమాన వేతనం గ్రాట్యుటీ అమలు చేయడం మొదలగు అన్ని డిమాండ్ల అమలుకు జనసేన టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే నెరవేరుస్తామని ఈ విషయాన్ని మా అధ్యక్షులు పవన్ కళ్యాణ్, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ పలు సందర్భాల్లో చెప్పారని గుర్తుచేశారు. స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీ చరణ్ అంగన్వాడీలు 27 రోజుల నుంచి దీక్ష చేస్తుంటే నీకు కనిపించడలేదా ఇదే జిల్లాకు చేదిన వ్యక్తేకదానువ్వు నీ రాజకీయ భవిష్యత్తు కోసం నియోజకవర్గమైతే మారావు కానీ అంగన్వాడిల సమస్యలు పట్టవా అన్నారు. ఈ కార్యక్రమంలో వీర మహిళలు జనసేన నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# బిందెల కాలనీవాసులు పక్కా గృహాలకు అర్హులు కారా?

## – జనసేన పార్టీ రాయలసీమ రీజినల్ ఉమెన్ కోఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** నగరంలోని రెండవ డివిజన్లో ఉన్న బిందెల కాలనీలో కొందరు నిరుపేదలు పక్కా గృహాలు లేక గుడిసెల్లో ఉంటున్నారని, వైసిపి ప్రభుత్వం అర్హులందరికీ సంక్షేమ పథకాలు వాలంటీర్ల ద్వారా అందిస్తున్న అన్ని గొప్పలు చెప్పుకుంటుందని, మరి బిందెల కాలనీలో నిరుపేదలకు ఎందుకు పక్కా గృహాలు కట్టించలేదని జనసేన పార్టీ రాయలసీమ రీజినల్ ఉమెన్ కోఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత వైసీపీ ప్రభుత్వాన్ని, అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డిని ప్రశ్నించారు. ఆదివారం 2వ డివిజన్ బిందెల కాలనీలో ఆమె మహిళలతో– మాటమంతి కార్యక్రమాన్ని రెండవరోజు నిర్వహించి స్థానిక సమస్యలను తెలుసుకొని జనసేన టిడిపి కూటమికి ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రెండవ డివిజన్ బిందెల కాలనీ నందు ఎంతో మంది నిరుపేద ప్రజల జీవిస్తున్నారని వారికి కనీస సదుపాయాలలో ఒకటైన గృహ నిర్మాణం వైకాపా ప్రభుత్వం మరచిందని పక్కా గృహాల నిర్మాణంలో వైసీపీ పేద ప్రజలకు తీరని అన్యాయం చేసిందని ధ్వజమెత్తారు. ఈ కాలనీలో ప్రాథమిక పాఠశాల లేక విద్యార్థులు చదువుకు దూరం అవుతున్నారని జనసేన టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే 2వ డివిజన్ పై ప్రత్యేక శ్రద్ధ చూపించి అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని అన్నారు. మహిళల కోసం జనసేన టిడిపి ఉమ్మడి మేనిఫెస్టోలో చేర్చిన అంశాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో వీర మహిళలు, జనసేన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సమాజ సేవలో దండు శ్రీనివాసులు

శింగనమల మేజర్ న్యూస్ : కాపు సంక్షేమ సేన అనంతపురం జిల్లా అధ్యక్షులు సంజీవరాయుడు ఆధ్వర్యంలో ఆదివార జిల్లా కేంద్రంలో బలిజ కులస్తుల ఆత్మీయ సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశంలో బలిజ సంఘం రాష్ట్ర నాయకులు దండు శ్రీనివాసులు మాట్లాడుతూ బలిజ కమ్యూనిటీ పరంగా నిర్వహించు ప్రతి కార్యక్రమానికి తనవంతుగా సహాయ సహకారాలు అందిస్తానని సంఘం యొక్క విలువలు కాపాడుతానని తెలిపారు. ప్రజా సేవా కార్యక్రమాల్లో నేను చేసిన కార్యక్రమాలను గుర్తించి అనంతపురం జిల్లా బలిజ సంఘం అధ్యక్షులు సంజీవరాయుడు నన్ను సత్కరించడం నాపైన మరింత బాధ్యత పెంచిందని తెలిపారు. వీరందరి ఆశీస్సులతో ముఖ్యంగా నన్ను ఆదరించే ప్రజలకు ఎప్పుడు రుణపడి ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో వెన్నెల క్రిష్ణ ,దాసరి గంగాధర్, రాయల్ దండు ప్రకాష్, దాసరి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.



## గ్రామ సచివాలయ సంక్షేమ, విద్యా సహాయకుల సమస్యలు పరిష్కరించాలి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: గ్రామ సచివాలయ సంక్షే మ, విద్యా సహాయకుల సమస్య లను పరిష్కరించాలని ఆ సంఘం గౌరవ అధ్యక్షులు ఏ సాయినాథ్ రెడ్డి, ఎం శ్రీపతి లు రాష్ట్ర ప్రభు త్వాన్ని కోరారు. ఆదివారం స్థానిక పెన్షనర్స్ భవన్లో జరిగిన అనంతపురం, సత్యసాయి జిల్లాల సంక్షేమ, సహాయకుల సాధారణ సర్వసభ్య సమావేశం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. సందర్భంగా సాయినాథ్ రెడ్డి, శ్రీపతి మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న అన్ని సంక్షేమ పథకాలను క్షేత్ర స్థాయిలో సమర్థ వంతంగా నిర్వహించి, ప్రభుత్వానికి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పేరు రావడం లో సచివాలయ సంక్షేమ, విద్యా సహాయకులు కీలకపాత్ర పోషిస్తున్నారన్నారు. అయితే ఈ ఉద్యోగులు ఆర్థిక , సర్వీస్ ప్రయోజనాలను కోల్పోయి ఇబ్బందులు పడుతున్నా రన్నారు. కావున ప్రభుత్వం ఈ ఉద్యోగులకు ప్రొబేషన్ పీరియడ్ లో రెండు సంవత్సరాల నోషనల్ ఇంక్రిమెంట్స్ ఇవ్వాల న్నారు. ప్రోబేషన్ 9నెలలు ఆలస్యంగా అయినందున అరియర్స్ చెల్లించాలన్నారు. సంక్షేమ ,విద్యా సహాయకులకు ప్రమోషన్ ఛానల్ ఇంతవరకు క్రియేట్ చేయలేదని, వెంటనే ప్రమోషన్ ఛానల్ క్రియేట్ చేసి రికార్డ్ అసిస్టెంట్ స్థాయి నుంచి జూనియర్ అసిస్టెంట్ స్థాయి పేస్కేల్ అమలుచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు అకులేటి లక్ష్మి నారాయణ, వై షణ్ముఖనంద రెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి, ముక్తపురం చంద్ర మోహన్, అనంతపురం జిల్లా ప్రెసిడెంట్ కురుబ అనిల్, కోశాధికారి ఏరుకుల రవికుమార్, నాయకులు సతీశ్, అశోక్ పాల్గొన్నారు.



## ప్రజలలో రాజకీయ చైతన్యం రావాలి

పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ : ప్రజలలో రాజకీయ చైతన్యం రావాలని ఓటు హక్కును సద్వినియోగం చేసుకుంటేనే ప్రజాస్వామ్యం కొనసాగు తుందని ప్రజాస్వామ్య హక్కుల సాధన ప్రతినిధి తలమర్ల మారుతి రెడ్డి తెలిపారు. ఆదివారం స్థానిక సాయి ఆరాధనలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ, ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థి తాను ప్రజలకు ఏం చేయబోతున్నాడో శ్వేత పత్రం విడుదల చేయాలన్నారు. కొత్త అభ్యర్థులు కాకుండా పాత అభ్యర్థులు పోటీ చేస్తే గతంలో ఇచ్చిన హామీలు ఎన్ని నెరవేర్చారు ఇప్పుడు ఏమి హామీలు ఇస్తారో ప్రకటించాలన్నారు. రాజకీయ చైతన్యంతో ప్రజలు తమ ఓటు హక్కును మంచి అభ్యర్థికి ఓటు వేసి ఆ అభ్యర్థి హామీలు నెరవేర్చకుం టే ఆ ప్రజాప్రతినిధిని నిలదీయాలన్నారు. అప్పుడే ప్రజాస్వామ్య వ్యవస్థ సక్ర మంగా అమలు కావడానికి అవకాశం ఉంటుందన్నారు. ప్రజల్లో చైతన్యం రావడానికి తాను గతంలో కరపత్రాల ద్వారా వివరించామని తెలిపారు. తాను ఏ రాజకీయ పార్టీకి వ్యతిరేకం కాదన్నారు. బావ సారూప్య గల వ్యక్తులతో కలసి రాబోయే ఎన్నికలలో ఓటు హక్కు విలువ పై విస్తృతంగా పుట్టపర్తి నియోజకవర్గ వ్యాప్తంగా ప్రచారం చేస్తామన్నారు.

